తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
ఆదివారం
16 ఆగస్టు 2026
పేజీలు - 18

# మువ్వన్నెల జెండా రెపరెపలు



## ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

వరంగల్ ఉమ్మడి జిల్లాలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. జిల్లాలకు ముఖ్యఅతిథులుగా హాజరై ప్రముఖులు ప్రజా ప్రతినిధులు,జిల్లా అధికారులు, ప్రజలు, స్కూల్ పిల్లలు హాజరయ్యారు. పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జాతీయ గేయాలాపన అనంతరం జాతిపిత మహాత్మా గాంధీ, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతం, తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. జిల్లాల్లో అమలవుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, సాధించిన ప్రగతిపై జిల్లా ప్రగతి నివేదికను సందేశము ప్రజలకు వివరించారు.

వార్తలు మెయిన్‌లో, లోపలి పేజీల్లో



## రామప్ప దేవాలయం అద్భుత కట్టడం..

- కేరళ మాజీ సిఎస్ రాజీవ్ సదానందన్..
- రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు...



వెంకటాపూర్ (రామప్ప ),ఆగస్టు15(జనం సాక్షి ): రామప్ప దేవాలయం అద్భుత కట్టడమని కేరళ మాజీ సిఎస్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ సదానందన్ అన్నారు.ఈ మేరకు ఆయన కుటుంబ సమేతంగా శనివారం వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలో గల రామప్ప దేవాలయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరిశ్ శర్మ,ఉమాశంకర్ లు వారికి స్వాగతం పలికగా,వారు రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.కాగా,వారికి స్వామి వారి ఆశీర్వచనాలు,తీర్థ ప్రసాదాలను అర్చకులు అందజేశారు. అనంతరం వారికి అలయ కార్యనిర్వహణ అధికారి ఇమ్మడి భాస్కర్ శాలువాలతో సన్మానించారు.అదేవిధంగా ఆలయ చరిత్ర, శిల్పకళ ప్రాముఖ్యత గురించి టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వారికి వివరించారు.అంతేకాకుండా వారు రామప్ప చెరువును సందర్శించి చెరువులో బోటింగ్ చేస్తూ ప్రకృతి అందాలను ఆస్వాదించారు.ఈ కార్యక్రమంలో వారి వెంట టూరిజం అధికారిని నేత్ర,ఈవో ఇమ్మడి భాస్కర్, ఆర్ఐ రమేష్,టూరిస్ట్ పోలీసులు అరుణ్, బద్రు,దశరథ్,హరిత మేనేజర్ శ్రవణ్, దేవాదాయ,పురావస్తు,టూరిజం శాఖల సిబ్బంది ఉన్నారు.

## రైతుల బాటలో ‘బీరు బాటిళ్ల బీభత్సం’!

- పొలాలకు వెళ్లే దారులు మందుబాబులకు అడ్డాలా?
- రహదారులపై పగిలిన సీసాలు.. రైతుల ప్రాణాలకు ముప్పు
- పోలీసుల నిఘా ఏదీ? అధికారుల స్పందన ఎప్పుడు?



కాటారం ఆగస్టు 15 (జనం సాక్షి ): సమాజానికి తిండి పెట్టే రైతన్న కూలి నాలి చేసుకొని పంట పొలాలకు నాట్లేసే కూలీలు పత్తి చేనులకు వెళ్లి కలుపు తీసే అక్క చెల్లె లా దారి వెంట నడవాల్సిందే, ఎక్కడ చూసినా ఏ దారి చూసినా మూలమలుపుల వద్ద చెట్ల కింద బీరు సీసాలు, పగలబడి ముక్కలుగా ఉండి కాళ్లకు తగిలి ఆసుపత్రిలో పాలవుతున్నారు . యువత ఆలోచించాలి దీనివలన పనిచేసుకోలేక కుటుంబం కుప్పకూలు తున్నాయి . బడికి వెళ్లే పిల్లలకు ఫీజులు కట్టలేక మంచానికే పరిమితమై నానావస్థపడుతూ ఉన్నది అమ్ముకుంటున్నారు . ఎందుకు వచ్చింది సీసా ఏమిటి పనికొచ్చే. కుటుంబాలు కూలిపోతున్నాయి ప్రజల చెపుతున్నారు. పొలం నాట్లు వేయడానికి ఛత్తీస్గడ్ , జార్ఖండ్, బీహార్ ఉత్తర ప్రదేశ్ చెందిన వలస కూలీలు పొలానికి నాట్లు వేస్తా ఉన్నారు. ఇక్కడి కూలీలు సరిపోక ఈ రైతాంగాన్ని కాపాడుతున్నారు. పొలంలో ఎండాకాలంలో తాగి పడవేసిన బీర్లు పగిలిన గాజు ముక్కలు వారి కాళ్లకు తగిలి మిగతా 18లో..


# సీనియర్ జర్నలిస్ట్ అత్రం తుకారం హఠాత్మరణం



**కెరమెరి/సిర్పూర్(యు) ఆగస్టు15 (జనంసాక్షి)** నమస్తే తెలంగాణ' కెరమెరి మండల విలేకరి ఆత్రం తుకారం (55) శుక్రవారం రాత్రి ఆకస్మికంగా మృతి చెందారు. రెండు రోజులుగా నీరసంగా ఉండటంతో శుక్రవారం మధ్యాహ్నం తన స్వగ్రామం సిర్పూర్(యు) కు వచ్చారు. శుక్రవారం సాయంత్రం అస్వస్థతకు గురి కావడంతో కుటుంబ సభ్యులు జైనూర్ హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ ఆడ్మిట్ అవ్వడంతో, విపరీతమైన రక్తపు వాంతులు కావడంతో అక్కడి వైద్యులు ఉట్నూర్ దవాఖానకు రిఫర్ చేశారు. అక్కడ వైద్య సేవలు అందే లోపే తుకారం మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. సిర్పూర్ మండల కేంద్ర నివాసి అయిన తుకారం కెరమెరిలోనీ ఝరి గ్రామంలో స్థిర పడ్డారు. అక్కడే ఉంటూ ఒక పక్క ఆర్ఎంపీగా పని చేస్తూ మరో పక్క విలేకరిగా సుమారు 30 సంవత్సరాలుగా పనిచేస్తున్నారు. మొదట్లో వివిధ పత్రికల్లో పని చేసిన ఆయన, 'నమస్తే తెలంగాణ' పత్రిక ప్రారంభం నుంచి మండల రిపోర్టర్‌గా కొనసాగుతున్నారు. ఇటీవల విలేకరులకు అక్రిడిటేషన్ కార్డులు ఇప్పించడంలో కీలకంగా పని చేశారు. ఆయన తండ్రి ఆత్రం మోగులయ్య ఐటీడీఏ డైరెక్టర్‌గా, కుల సంఘం పెద్దగా అనేక సంవత్సరాలు పని చేశారు. తుకారం మృతి పట్ల మండల పాత్రికేయులు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ దిగ్భ్రాంతికి గురయ్యారు.

# రైతు కుటుంబాలకు రూ.2 లక్షల బీమా చెక్కులు

## రైతులకు సహకార సంఘం అండగా ఉంటుంది: చైర్మన్ ఎర్ర రఘునందన్‌రెడ్డి



**లక్ష్మణ చందా, ఆగస్టు 15 (జనం సాక్షి)** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లక్ష్మణ్‌చందాలో వ్యవసాయ రుణం తీసుకున్న ఇద్దరు రైతులు మృతి చెందడంతో వారి కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున బీమా చెక్కులను శనివారం అందజేశారు. లక్ష్మణ చందా కు చెందిన సుంకరి పెద్ద ఎల్లన్న, మునిపెల్లి గ్రామానికి చెందిన అలిశెట్టి గణేష్ కుటుంబాలకు సహకార సంఘం చైర్మన్ ఎర్ర రఘునందన్‌రెడ్డి, వైస్ చైర్మన్ సింగం వెంకటరాజు, సంఘం డైరెక్టర్లు ఎన్.రాజారెడ్డి, ఏ.నరేష్ బీమా చెక్కులను అందించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఎర్ర రఘునందన్‌రెడ్డి మాట్లాడుతూ.. రైతుల సంక్షేమానికి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. రైతులు సహకార సంఘం అందిస్తున్న బీమా, రుణ తదితర సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులందరూ తప్పనిసరిగా తమ ఆధార్ వివరాలను సంఘంలో నమోదు చేసుకోవాలని కోరారు. రైతుల కుటుంబాలకు ఆపద సమయంలో ఆర్థిక భరోసా కల్పించేందుకు సహకార సంఘం ద్వారా అందుతున్న బీమా పథకాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. రైతులకు అవసరమైన సహకారాన్ని అందించేందుకు సంఘం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్, సాయి ప్రసాద్, సంఘ కార్యదర్శి వజీర్ పాషా, జి.శ్రీనివాస్‌రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్, లక్ష్మణ్‌చందా సర్పంచ్ రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొండ్ర నరేష్‌రెడ్డి, సంఘ సిబ్బంది రమణ, నర్సయ్య, సతీష్, సాయి, రాజేశ్వర్‌తో పాటు వివిధ గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

# జై జవాన్ సమితి ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**భైంసా, ఆగస్టు 15(జనంసాక్షి):** భైంసా పట్టణంలో జై జవాన్ సమితి ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సమితి ఆధ్వర్యంలో వినూత్న ఆలోచనతో దేశానికి అన్నం పెట్టే రైతులు, దేశ సరిహద్దుల్లో సేవలందిస్తున్న ఆర్మీ జవాన్లతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. దేశ రక్షణలో సైనికులు, దేశ ఆహార భద్రత కోసం కష్టపడుతున్న రైతులు ఇద్దరూ దేశానికి వెన్నెముకగా నిలుస్తున్నారని అధ్యక్షులు మల్లేష్ పేర్కొన్నారు. జవాన్ల త్యాగాలకు, రైతుల కష్టానికి గౌరవం తెలిపే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ జెండాకు వందనం చేసి, దేశ సమగ్రత, ఐక్యత, సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ప్రధాన కార్యదర్శి దిలీప్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జై జవాన్ సమితి సభ్యులు, ఆర్మీ జవాన్లు గోపాల్ ,సంతోష్,రైతులు కుంట రాజేశ్వర్ ,నిమ్మలగట్టు కౌన్సిలర్ సుభాష్ సేవ సమితి సభ్యులు భీమ శంకర్,ప్రవీణ్,మధు రాకేష్ అనిల్ గాలి రాజన్న స్థానిక ప్రజలు తదితరులు పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.

# కుబీర్ మండలంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**కుబీర్, ఆగస్టు 15, (జనంసాక్షి):** కుబీర్ మండల వ్యాప్తంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం వైభవంగా జరిగాయి. మండల కేంద్రంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ప్రైవేటు సంస్థల్లో జాతీయ పతాకాన్ని ఎగురవేసి, మువ్వన్నెల జెండాకు ఘనంగా వందనం సమర్పించారు. స్థానిక ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన అమరవీరులు, స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశ విముక్తికై పోరాడిన మహనీయుల త్యాగాలను ఈ సందర్భంగా వక్తలు స్మరించుకున్నారు. విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకుని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. పాఠశాలల్లో విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి సాంస్కృతిక కార్యక్రమాలు, గేయాలాపనలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో మండల ప్రజాప్రతినిధులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజాసంఘాల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**నెరడిగొండ ఆగస్టు15(జనంసాక్షి):** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇచ్చోడలోని టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అబ్జర్వర్,బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండానుఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాథోడ్ బాపురావు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలకు అనుగుణంగా దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గం టీఆర్ఎస్ పార్టీ నాయకులు మండల నాయకులు,కార్యకర్తలు, పెద్దలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ జెండాకు వందనం చేశారు.

# 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో బోథ్ ఎమ్మెల్యే



**నెరడిగొండ ఆగస్టు15(జనంసాక్షి):** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. శనివారం బోథ్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీసు ఫరెడ్ గ్రౌండ్లో అధికారికంగా నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా వచ్చిన ప్రభుత్వ సలహాదారులు షబీర్ అలీని స్వాగతం పలికారు. అనంతరం పలు శాఖల అధికారులకు ఉత్తమ ఉద్యోగి అవార్డులను అధితులతో కలసి అందజేశారు. ఎందరో మహనీయుల త్యాగాలు,పోరాటాల ఫలితంగానే మనకు స్వాతంత్ర్యం లభించిందని అన్నారు. బోథ్ నియోజకవర్గ అభివృద్ధి,ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, నాయకులు,పాల్గొన్నారు.

# మల్లాపూర్ పాఠశాల

# 10వ తరగతి విద్యార్థులకు నగదు బహుమతులు



**లక్ష్మణ చందా, ఆగస్టు 15,( జనం సాక్షి)** మల్లాపూర్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో మునిపెల్లి గ్రామస్థుడు సీఏ నికేష్‌రెడ్డి నగదు బహుమతులు అందజేశారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ బహుమతిగా జుంజురు రిషి వర్ధన్‌కి 12,000, ద్వితీయ బహుమతిగా రాణి కి రూ.8,000 చొప్పున అందించారు. విద్యార్థుల్లో చదువుపై ఆసక్తిని పెంపొందించడంతో పాటు, వారి భవిష్యత్ విజయాలకు ప్రోత్సాహం అందించాలనే లక్ష్యంతో ఈ బహుమతులు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ గ్రామ సర్పంచ్ ఉడత స్వప్న భీమేష్, మునీపెల్లి గ్రామ సర్పంచ్ మేడిపల్లి సునీత గంగాధర్, మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా 5వ నల్ల పోచమ్మ ఆలయ వార్షికోత్సవం



**ఖానాపూర్ ఆగస్టు 15 (జనం సాక్షి)** పట్టణ పోలిమేరలోని రెంకొని వాగు ఒడ్డున ఉన్న నల్ల పోచమ్మ ఆలయ 5వ వార్షికోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. శనివారం ఉదయం నుండే ఆలయ అర్చకులు ఈశ్వర చారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక కౌన్సిలర్ గొర్రె తిరుమల గంగాధర్ దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తుల సహకారంతో భక్తులకు అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేసి మౌలిక సదుపాయాలు కల్పించారు. అలాగే ఆలయాన్ని దర్శించుకున్న భక్తులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి మొక్కులు చెల్లించుకున్నారు. పరిసర ప్రాంతాల నుండి భారీగా భక్తులు తరలివచ్చారు.

## ఉత్తమ సేవలందించిన పలు శాఖల అధికారులకు ప్రశంస పత్రాలు



**మహదేవపూర్ :ఆగస్టు 15 (జనంసాక్షి):** శనివారం రోజున స్వాతంత్రం దినోత్సవ వేడుకల సందర్భంగా ఉత్తమ సేవలందిం చినందుకు మహదేవపూర్ మండలంలో పలుశాఖలోఉత్తమ సేవలందించిన అధికారులు ఐసిడిఎస్ కార్యాలయం సిడిపిఓఅయిత రాధికరెడ్డి మండలపరిషత్ కార్యాలయంలో ఉపాధిహామీ ఉద్యోగి జూనియర్ ఇంజనీర్ శ్రీనివాస్ గౌడ్, ఝాన్సీ లక్ష్మీబాయి మండల సమైక్య కార్యాలయం ఎపియం రాజయ్య, ఇరిగేషన్ ఏఈ రవికుమార్ లకు స్వతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లాఅధికారిక కార్యక్రమంలోప్రభుత్వ విప్ ,యేన్నపురెడ్డి శ్రీనివాస్ రెడ్డి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రశంస పత్రం అందజేశారు. ప్రశంస పత్రం అందజేసినందుకు వీరు కృతజ్ఞతలు తెలిపారు.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న పరకాల శాసనసభ్యులు

**రేవూరి ప్రకాశ్ రెడ్డి**



**పరకాల, ఆగస్టు 15,(జనం సాక్షి ):**పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం మరియు అమరధామంలో నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను అర్పించిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత అని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను సాకారం చేయడానికి ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. దేశ ప్రజలందరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.లక్షలాది మంది అమరవీరుల త్యాగాల పునాదులపై నిర్మితమైన భారతదేశాన్ని కాంగ్రెస్ పార్టీ పాలనలో అభివృద్ధి పథంలో నడిపించిందని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల జీవిత గాథలు నేటి తరానికి ఆదర్శప్రాయమని, వారి దేశభక్తి, సేవా భావాన్ని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని సూచించారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహాత్మా గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్య లక్ష్య సాధన దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. గ్రామీణాభివృద్ధి, ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం పంపిణీ



**చెన్నారావుపేట, ఆగస్టు 15 ( జనం సాక్షి):** మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయంగా 50 కిలోల బియ్యాన్ని పంపిణీ చేశారు. మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన మేకల కట్టయ్య ఇటీవల మరణించాడు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశానుసరం మండల అధ్యక్షులు సిద్దన రమేష్, గ్రామ అధ్యక్షులు వట్టె తిరుపతి రెడ్డిల సూచన మేరకు మృతుడి కుటుంబ సభ్యులను శనివారం పరామర్శించి ఆర్థిక సహాయంగా 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొమ్మెర కొమ్మాలు, నవీండ్ల మల్లయ్య, చిలపాక రాజు, బొమ్మెర రవీందర్, పులి సారయ్య, పులి సాంబయ్య, మంద ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పరకాల అభివృద్ధిపై చల్లా ధర్మారెడ్డి ఘాటు వ్యాఖ్యలు



**పరకాల, ఆగస్ట్ 15, (జనం సాక్షి):** బీఆర్ఎస్ హయాంలో,కేసీఆర్ గారి సహకారంతో పరకాల ప్రజల ఆకాంక్ష మేరకు మంజూరుచేసి పూర్తి చేసిన 100 పడకల ఆసుపత్రి, డిగ్రీ కళాశాలకు రంగులు వేసి,తామే అభివృద్ధి చేసినట్లు ఎమ్మెల్యే గొప్పలు చెప్పుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి విమర్శించారు.రెండున్నరేళ్లలో పరకాల పట్టణానికి కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా చేసిందేమీ లేదని, పూర్తయిన 100 పడకల ఆసుపత్రిని ఇంతకాలం ప్రజలకు ఎందుకు అందుబాటులోకి తీసుకురాలేకపోయారో ఎమ్మెల్యే ఆత్మవిమర్శ చేసుకోవాలని అన్నారు.ఇప్పటికీ హాస్పిటల్ కి సంబంధించిన పరికరాలు అందుబాటులో లేవని,సిబ్బంది నియామకం కూడా కాలేదని అన్నారు.సిబ్బంది నియామకం పారదర్శకంగా ఉండాలని డిమాండ్ చేసారు.బీఆర్ఎస్ చేసిన పనులకు రంగులు వేసుకోవడం కాదు.. కాంగ్రెస్ చేసిన ఒక్క కొత్త అభివృద్ధి పనినైనా ప్రజలకు చూపించాలని చల్లా ధర్మారెడ్డి సవాల్ విసిరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీతారాంపురంలో మద్యపాన నిషేధానికి శ్రీకారం




**దేవరుప్పుల, ఆగస్టు 15 (జనం సాక్షి):** స్వాతంత్ర్య దినోత్సవ వేళ దేవరుప్పుల మండలం సీతారాంపురం గ్రామం మద్యపాన నిషేధానికి శ్రీకారం చుట్టింది. గ్రామ సర్పంచ్ బస్వా ఏలేంద్ర ఆధ్వర్యంలో మహిళలు, గ్రామస్తులు భారీ ర్యాలీ నిర్వహించి మద్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.మద్యం కారణంగా కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా నష్టపోతున్న నేపథ్యంలో గ్రామంలో మద్యం విక్రయాలను పూర్తిగా అరికట్టాలని గ్రామస్తులు నిర్ణయించారు. గ్రామంలో మద్యం విక్రయిస్తే రూ.1 లక్ష జరిమానా విధించేందుకు తీర్మానించారు. మద్యం లేని గ్రామమే ఆరోగ్యకరమైన గ్రామం అనే నినాదంతో మహిళలు, యువత గ్రామ ప్రజలు ముందుకు వచ్చి మద్యపాన రహిత సీతారాంపురం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## దేవరుప్పుల మండలంలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు



**దేవరుప్పుల, ఆగస్టు 15 (జనం సాక్షి):** దేవరుప్పుల మండల వ్యాప్తంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్వో కార్యాలయంలో అశ్వత్ అహ్మద్ పాషా, ఎంపీడీవో కార్యాలయంలో మేనక పౌడెల్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై సృజన్ కుమార్ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు దావెర అనిల్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు తీగల దయాకర్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. మండలంలోని వివిధ ప్రభుత్వ శాఖల కార్యాలయాల్లోనూ జాతీయ పతాకాలను ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణలో ఆకట్టుకున్నారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశభక్తి సందేశాలు అందించారు. దేశ ఐక్యత, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**చెన్నారావుపేట, ఆగస్టు 15 ( జనం సాక్షి):** కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్ధన రమేష్ జాతీయ జెండా ఆవిష్కరించారు. అలాగే చెన్నారావుపేట సొసైటీ ఆవరణలో సొసైటీ చైర్మన్ భూక్య గోపాల్ నాయక్, అమీనాబాద్ సొసైటీ కార్యాలయం ఆవరణలో సొసైటీ చైర్మన్ మొగిలి వెంకట్ రెడ్డిలు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఆవుల రాములు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేష్, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, హంస విజయరామరాజు, మాదారపు చరణ్, భూక్య భాస్కర్, జున్నుతుల మహేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ దొంతి శ్రీనివాస్, బొంత శ్రీనివాస్, చెవ్వ వెంకటేశ్వర్లు, మహమ్మద్ అమిరుద్దీన్, తప్పెట వెంకటేశ్వర్లు, కందిక ప్రవీణ్ కుమార్, మెంతుల రమేష్, తోట రాముడు, వనపర్తి శోభన్, తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపెల్లిలో శ్రీకాంతాచారి విగ్రహానికి ఘన నివాళులు



**దేవరుప్పుల ఆగస్టు 15 (జనం సాక్షి):**80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని దేవరుప్పుల మండలం గొల్లపెల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నివాళులర్పించారు. గ్రామంలోని అమరవీరుడు శ్రీకాంతాచారి విగ్రహానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మండల అధ్యక్షుడు తీగల దయాకర్ అన్నారు. శ్రీకాంతాచారి త్యాగం తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ఈ కార్యకర్తలు మాజీ ఎంపీపీ కొల్లూరి సోమన్న ఆలకుంట్ల యాదగిరి భాషిపాక సాయిలు తాటిపల్లి మహేష్ తోటకూరి కిష్టయ్య తీగల సత్యనారాయణ చింత యాదగిరి తోటకూరి దశరథ రామచందర్ నక్క రమేష్ శిల తిరుమలేష్ గొడిశాల మల్లేష్ కూతాటి నర్సింహ నవీన్ నాయక్ గుండె రమేష్ మధు పాల్గొన్నారు.

## 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా




**నర్సంపేట ఆగస్టు 15 (జనం సాక్షి):**80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నర్సంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి . జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించి జాతీయ జెండాకు వందనం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్ . మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు మరియు అధికారులు పాల్గొని జాతీయ పతాకానికి వందనం చేసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# త్యాగాల స్ఫూర్తితో దేశ ఐక్యతను కాపాడాలి: మహేశ్వర్‌రెడ్డి



**నిర్మల్ బ్యూరో , ఆగస్టు 15,(జనంసాక్షి)..** 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్మల్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసి ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా బీజేపీ కార్యాలయం, గాంధీ పార్క్, ట్యాంక్‌బండ్ వద్ద జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. వారి స్ఫూర్తితో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని, ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరిస్తూ దేశ ఐక్యత, సమగ్రతను కాపాడాలని పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగడం సుస్థిర పాలనకు నిదర్శనమన్నారు. దేశాన్ని ప్రపంచ శక్తిగా నిలిపేందుకు కేంద్ర ప్రభుత్వం అనేక సంస్కరణలు, కీలక నిర్ణయాలు తీసుకుంటోందని తెలిపారు. కార్యక్రమాల్లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్, సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, భూమయ్య, మేడిసెమ్మ రాజు, రాజేశ్వర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు సత్యం చంద్రకాంత్, పట్టణ అధ్యక్షుడు ఆకుల కార్తీక్, సుంకరి సాయి, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహణ
- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ



**మావల ఆగస్టు 16( జనం సాక్షి):** ఆదిలాబాద్ పట్టణంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా, కన్నుల పండుగగా నిర్వహించారు. ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. వేడుకలకు వచ్చిన ప్రభుత్వ సలహాదారుకు జిల్లా అధికారులు పూల మొక్క అందించి ఘన స్వాగతం పలికారు. జాతీయ గీతం, రాష్ట్ర గీతాలాపన అనంతరం కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా మహమ్మద్ షబ్బీర్ అలీ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూరుతోందన్నారు. జిల్లా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయడం వల్ల ఆదిలాబాద్ జిల్లా పలు రంగాల్లో ముందంజలో నిలుస్తోందని ప్రశంసించారు. ఇదే స్ఫూర్తితో మరింత అంకితభావంతో పనిచేసి జిల్లా అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. వేడుకల్లో భాగంగా వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గేయాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం ప్రభుత్వ సలహాదారు, జిల్లా కలెక్టర్, ఎస్పీలు కలిసి విధి నిర్వహణలో విశిష్ట ప్రతిభ కనబరిచిన వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. అవార్డులు బాధ్యతను మరింత పెంచుతాయని, ప్రజాసేవలో ఇదే నిబద్ధత కొనసాగించాలని ఆకాంక్షించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రశంసాపత్రాలతో సత్కరించి అభినందించారు. వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన శకటాలు, అభివృద్ధి ప్రదర్శన స్టాళ్లను సందర్శించి పరిశీలించారు. పోలీస్ శాఖ నిర్వహించిన ఆకర్షణీయ పరేడ్ వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, అదనపు కలెక్టర్లు రాజేశ్వర్, ఆర్.ఎస్. చిత్రు, ఏ ఎస్పీలు మౌనిక, రుత్విక్ సాయి కోటే, డి ఎఫ్ వో చిన్న విశ్వనాథ్ భూసా రెడ్డి, ఆర్డీఓ జగదీశ్వర్ రావు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

# జీఎం కార్యలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**శ్రీరాంపూర్(జనంసాక్షీ):** శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి జిఎం కార్యలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ ఎందరో త్యాగదనుల పోరాట ఫలితంగా స్వాతంత్ర్యం సిద్ధించింది అన్నారు. ప్రపంచంలో ఎవరికైనా ఎక్కడైనా కావాల్సింది స్వాతంత్యంగా జీవించగలిగే హక్కు అని అలా మనం స్వాతంత్ర్యం సాధించకొని 79 వసంతాలు పూర్తిచేసుకొని 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్న సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.సింగరేణి దేశంలోనే మరే ప్రభుత్వరంగ సంస్థ కల్పించనన్ని సంక్షేమ పథకాలు కల్పిస్తూ ఒక ఉపాధికల్పన కేంద్రంగా కొనసాగుతోంది అన్నారు. కేవలం బొగ్గు ఉత్పత్తికే పరిమితం కాకుండా థర్మల్ పవర్,సోలార్, గ్యాసిఫికేషన్,గ్రీన్ ఎనర్జీతో పాటు ఇతర మైనింగ్ రంగాలవైపు కూడా అడుగులు వేస్తున్నాం అన్నారు.కంపెనీ స్థాయిలో ఉత్తమ ఉద్యోగిగా ఎంపికై ఇవాళ కొత్తగూడెంలో చైర్మన్ చేతుల మీదుగా సత్కారం పొందిన సామాని సదానందంతో పాటు ఏరియా పరిధిలో ఉత్తమ ఉద్యోగిగా సత్కారం పొందిన ఉద్యోగులను, ప్రతిభావంతులైన విద్యార్థులను అభినందించారు.అనంతరం సింగరేణి పాఠశాల విద్యార్థులు,సింగరేణి కళాకారుల బృందం సభ్యులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టకున్నాయి.ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జీఎం కృష్ణ ప్రసాద్,గుర్తింపు సంఘం బ్రాంచి సెక్రటరీ బాజీసైదా, సీఎంఓఏఐ ప్రెసిడెంట్ లక్కాకుల మహేష్,డీజీఎం అనిల్ కుమార్,అన్ని విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు,సేవా సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు ఉత్తమ పురస్కారాలు



**ఖానాపూర్ ఆగస్టు 15 (జనం సాక్షి)** మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలలో వివిధ విభాగాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు ప్రభుత్వం ఉత్తమ పురస్కారాలు అందజేసింది. శనివారం జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఏర్పాటుచేసిన అవార్డుల ప్రధానం కార్యక్రమంలో కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో విశిష్ట సేవలు అందించిన డాక్టర్ వంశీ మాధవ్‌ను ఉత్తమ డాక్టర్‌గా, శ్రీనివాసచార్యులకు ఉత్తమ ఫార్మసిస్టుగా ప్రశంస పత్రాలు అందజేశారు. అలాగే అటవీశాఖలో అటవీ క్షేత్రాధికారిగావిధులు నిర్వహిస్తున్న కిరణ్ కుమార్, అటవీ శాఖ డివిజనల్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న సంతోష్ రాజులను ఉత్తమ ఉద్యోగులుగా గుర్తించి ప్రశంస పత్రాలు అందజేశారు. 108 అంబులెన్స్‌లో ఈఎంటిగా విధులు నిర్వహిస్తున్న తిరుపతిని కూడా ఉత్తమ సేవకుడిగా గుర్తించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

# 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**భీమిని ఆగస్టు15( జనం సాక్షి ).** 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి జాతీయ గీతాలాపన చేశారు. తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ బికర్నదాస్ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రమేష్ పోలీస్ స్టేషన్లో ఎస్సై కోటేశ్వర్ వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయ అధికారిని రజిత మండల విద్యా వనరుల కేంద్రంలో మండల విద్యాధికారి వెంకటస్వామి ఐకెపి కార్యాలయంలో ఏపీఎం బ్రహ్మయ్య కస్తూర్బా గాంధీ పాఠశాలలో ప్రత్యేక అధికారిని దివ్య జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వెంకటస్వామి గ్రంథాలయంలో రామారావు త్రివర్ణ పతాకాలను ఎగురవేశారు మొదట జాతీయ గేయాలపన అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి వందన సమర్పణ చేశారు ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సంఘర్ష రవీందర్రావు డిప్యూటీ తహసిల్దార్ గోవర్ధన్ ఆర్ఐ కిషన్ రావు జూనియర్ అసిస్టెంట్ చిరంజీవి జిపిఓలు శ్రీదేవి కార్తీక్ దుర్గాప్రసాద్ పరమేశ్వరి శంకర్ సూపర్డెంట్ వేణుగోపాల్ సీనియర్ అసిస్టెంట్ రవీందర్ జూనియర్ అసిస్టెంట్ అవినాష్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పంజాల శ్రీనివాస్ గాదం లక్ష్మీనారాయణ నాయకులు అధికారులు పాల్గొన్నారు

# ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవం



**ఖానాపూర్ ఆగస్టు 15 (జనం సాక్షి)** 80వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు విద్యాసంస్థలు, ఆయా సంఘాల ఆధ్వర్యంలో త్రివర్ణ పథకాన్ని ఆవిష్కరించి సంబరాలు జరుపుకున్నారు. శనివారం నిర్వహించిన ఈ ప్రత్యేక కార్యక్రమాలలో పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సుజాత, ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ స్వర్ణ రెడ్డి, పోలీసు స్టేషన్ లో సీఐ సత్యనారాయణ, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రాధా రాథోడ్, ఫారెస్ట్ డివిజనల్ కార్యాలయంలో ఎఫ్ డి ఓ శివకుమార్, వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ పడిగల భూషణ్, ప్రెస్ క్లబ్ లో అధ్యక్షుడు పడాల లక్ష్మీనారాయణ, ఆయా ప్రభుత్వ కార్యాలయా లలో ప్రభుత్వ అధికారులు, గ్రామ పంచాయతీ కార్యాలయాలలో సర్పంచులు, ప్రైవేటు రంగ సంస్థలు, సంఘాల ఆధ్వర్యంలో ఆయా సంఘాల బాధ్యులు రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో ఆయా పార్టీల బాధ్యులు జాతీయ జెండాను ఆవిష్కరించి సంబరాలు జరుపుకున్నారు.

# జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి

**హన్మకొండ ప్రతినిధి ఆగస్టు 15 (జనం సాక్షి) :**భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు హన్మకొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర రెవెన్యూ,, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ పనిచేస్తోందన్నారు. హన్మకొండ జిల్లాలో ప్రభుత్వం చేపట్టిన వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని వివరించారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, నాణ్యమైన పౌర సేవలు అందించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. దేశ సమగ్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, ఇతర ప్రజాప్రతినిధులు స్వాతంత్ర్య సమరయోధులను, వారి కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు. దేశ స్వాతంత్ర్యం కోసం వారు చేసిన త్యాగాలు, సేవలు చిరస్మరణీయమని కొనియాడారువివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శకటాలు, అభివృద్ధి కార్యక్రమాల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వ్యవసాయ, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్య, మత్స్య, గృహ నిర్మాణ, విద్య, జీడబ్ల్యూఎంసీ, రెవెన్యూ, పశుసంవర్ధక శాఖలు తమ శాఖల ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలను శకటాలు, ప్రదర్శనల ద్వారా



వివరించాయి. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన దేశభక్తి, సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకలకు మరింత శోభను తీసుకొచ్చి, ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం సందర్భంగా విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు, ఉద్యోగులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు, ప్రదానం చేశారు. కార్యక్రమంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత, హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న, కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, డిసిపి ధార కవిత, ఆదనవు కలెక్టర్ రవి, డిఆర్ ఓ శ్రీనివాస్, ప్రజాప్రతి నిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, నగర ప్రముఖులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వెంకటాపూర్ మండలంలో ఘనంగా 80 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు

## ప్రభుత్వ కార్యాలయాల్లో జెండావిష్కరించిన అధికారులు

**వెంకటాపూర్ (రామప్ప ), ఆగస్టు 15(జనం సాక్షి ):**-80వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు వెంకటాపూర్ మండలంలో శనివారం ఘనంగా జరిగాయి. మండలంలోని గ్రామ పంచాయతీల వద్ద ఆయా గ్రామాల సర్పంచులు జెండా ఎగురవేశారు. అదేవిధంగా మండలం లోని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జెండాను ఎగురావేశారు. అంతేకాకుండా మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ గిరిబాబు,మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాజు, పోలీస్ స్టేషన్లో ఎస్సై చల్లా రాజు,ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ శ్రీకాంత్, విద్యుత్ సబ్ స్టేషన్ లో ఏఈ రమేష్ గౌడ్ లు జెండాలను ఎగురవేసి వేడుకలను నిర్వహించారు. అలాగే మండలంలోని పాలంపేట గ్రామంలో గల జర్నలిస్ట్ కాలనీలో రామప్ప జర్నలిస్టు సొసైటీ నూతన అధ్యక్షుడు ఒద్దుల మురళీ జెండాను ఎగరవేసి వేడుకలను నిర్వహించారు. వెంకటాపూర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ




కార్యాలయంలో సర్పంచ్ మామిడిశెట్టి సుగుణ,నల్లగుంట గ్రామం లో సర్పంచ్ భూక్యా శ్రీదేవి శంకర్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలు అంబరాన్ని అంటాయి. ఒక పక్క ఈ వేడుకల్లో మండలంలోని జర్నలిస్టులు,ఆయా గ్రామాల సర్పంచులు,అధికారులు,ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పలిమెల లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**పలిమెల ఆగస్టు15( జనం సాక్షి ):**పలిమెల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు ఆవరణలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దందేరా రాజేందర్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున హాజరై అందరి సమక్షంలో జాతీయ జెండాను దందేరా రాజేందర్ ఎగురా వేశారు గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితమే నేటి స్వాతంత్ర్యమని పేర్కొన్నారు. వారి త్యాగ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ప్రజల అభ్యున్నతికి కృషి చేయాలని కాంగ్రెస్ నేతలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిన్నింటి మధుసూదన్ రావు, కుమ్మరి అంజయ్య, దాసరి సంతోష్, జవ్వాజి పుష్పలత కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండెబోయిన చిన్నన్నా , గుండెబోయిన వెంకట్ స్వామి , దందేర సురేష్, జవ్వాజి తిరుపతి, కుమ్మరి మల్లయ్య ,లింగయ్య, బైత్ సమ్మయ్య, ధన్ రాజ్ యూత్ కాంగ్రెస్ నాయకులు దాసరి రాజేష్ దందర రాకేష్,ఉమేష్ యాదవ్, సుధాకర్, బడిష సరయ్య, గుండ్లపెల్లి సాయి,చైదారి రాకేష్, తొర్రెమ్ శ్రీనివాస్, రామచంద్ర శీ ,చెడలా ఇస్తారి తదితరులు నాయకులు కార్య కర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా

## మున్సిపల్ 26వ వార్డు కౌన్సిలర్ మండల శ్రీదేవి శ్రీనివాస్

**నర్సంపేట ఆగస్టు 15 (జనం సాక్షి):** నర్సంపేట మున్సిపల్ పరిధిలో 26వ వార్డు స్థానిక కౌన్సిలర్ మండల శ్రీదేవి శ్రీనివాస్ .జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ జెండాకు వందనం చేశారు. ఈ కార్యక్రమంలో 26వ వార్డు బిఆర్ఎస్ వార్డు అధ్యక్షులు గుండెబోయిన శివకోటి, దోనాల రవి. వేల్పుల శ్రీను, ఇరగదీన్ల పెంచలయ్య, దోర్నాల శ్రీధర్, చల్ల కర్ణాకర్, కొమ్మ వీరస్వామి, బండి రవి, మండల సంతోష్, అడుప రాంబాబు, నీరటి రంజిత్, బత్తుల రవి, కొమ్మ శ్రీకాంత్, నాడెం రామకృష్ణ, , కళ్లెపు మనోహర్రావు, చిలుపూరు శీను, వెంకటేశ్వర్లు, రిటైర్డ్ టీచర్లు నాడెం సాంబయ్య, మార్త శంకర్,మార్త నరసయ్య, బండి సన్ని, దోనాల సిద్దు, కడారి బాలరాజు, సకినాల పుల్లయ్య, అడప సర్వేశం, సతీష్, ఆకుల జనార్ధన్, నీరటి శివ, ఉదయగిరి రమేష్, నరసయ్య, కొమ్మ స్వరూప, సకినాల ఉపేంద్ర మండల



సరోజన స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొని జాతీయ పతాకానికి వందనం చేసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**చెన్నారావుపేట, ఆగస్టు 15 ( జనం సాక్షి):** బిఆర్ఎస్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం చెన్నారావుపేట మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఆవరణలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్నె వెంకన్న జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం చెన్నారావుపేట మండల ప్రజలకు 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలను తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్, చెన్నారావుపేట మాజీ సొసైటీ చైర్మన్ చింతకింది వంశీ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అమ్మ రాజేష్, జిల్లా పరిషత్ మాజీ కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ రఫీ, మండల పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ అబ్దుల్ గఫార్, మండల ఉపాధ్యక్షులు కుసుమ నరేందర్, మండల యూత్ ప్రెసిడెంట్ మంచోజు మనోజ్ కుమార్, మండల కార్యదర్శి సాధు నర్సింగరావు, మండల నాయకులు జున్నుతుల రాంరెడ్డి, తూటి శ్రీనివాస్, కడుదూరి సంపత్ రెడ్డి, ఎర్ర మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ కుండె మల్లయ్య, జున్నుతుల శ్రీధర్ రెడ్డి, హంస సాంబయ్య, మండల సోషల్ మీడియా ఇన్చార్జ్ బోడ మురళి నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు కందకట్ల సాంబయ్య, రాసమల్ల సతీష్, జంగిలి రాజు, గట్ల రాంబాబు, గొడిశాల సురేందర్, గుజ్జుల బాబురావు, కంకల రాజు, కందికొండ విజయ్, బోడ రవి నాయక్, మూడు రమేష్, రాజిరెడ్డి, మంద చిన్ను, అడుప అశోక్, చిలువేరు నగేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాల్లో రెపరెపలాడిన జాతీయ జెండాలు



**చెన్నారావుపేట, ఆగస్టు 15 ( జనం సాక్షి):** ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాలు రెపరెపలాడాయి. శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. చెన్నారావుపేట తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ మహమ్మద్ ఆబిద్ అలీ, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వెంకట సాయి శివానంద్, పోలీస్ స్టేషన్ లో ఎస్సై రాజేష్ రెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిని సరోజ, చెన్నారావుపేట రైతు వేదిక వద్ద ఏఈఓ తిరుపతి, ఆశాజ్యోతి మండల సమాఖ్య కార్యాలయం ఆవరణలో అధ్యక్షురాలు వెంకటలక్ష్మి, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో స్పెషలాఫీసర్ మెట్టుపల్లి జ్యోతి, అమీనాబాద్ మోడల్ స్కూల్ లో ప్రిన్సిపాల్ జ్యోతి, విద్యుత్ సబ్ స్టేషన్ ఆవరణలో ఏఈ సంపత్, చెన్నారావుపేట గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్య రెడ్డి, భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు బండి ఉపేందర్, బిజెపి కార్యాలయం ఆవరణలో మండల అధ్యక్షులు దామెరుప్పుల శేఖర్, గ్రామాలలో గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద గ్రామ సర్పంచులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

# సంకల్పంతో దేశ ప్రగతి సాధించాలి

**బచ్చన్నపేట ఆగస్టు 15 ( జనం సాక్షి):** 80 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో భారతదేశ స్వతంత్ర కోసం అమరులైన ఎంతోమంది స్ఫూర్తితో దేశ అభివృద్ధికి సంకల్ప దీక్షతో మనమందరం పనిచేయాలని బచ్చన్నపేట తహసిల్దార్ హుస్సేన్. సబ్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎమ్మార్వో ఆఫీస్ ముందు ఎమ్మార్వో హుస్సేన్. పోలీస్ స్టేషన్ ముందు ఎస్సై శ్రీకాంత్ జాతీయ జెండా ఎగరవేసి దేశ అభివృద్ధికి అందరూ పాట పాడాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శనివారం మండలంలోని అన్ని గ్రామాల ప్రభుత్వ కార్యాలయం ముందు అధికారులు. గ్రామపంచాయతీల ముందు సర్పంచులు. పార్టీ ఆఫీసుల ముందు పార్టీ అధ్యక్షులు. కార్మిక సంఘాల కార్యాలయం ముందు కార్మిక సంఘం నాయకులు జాతీయ జెండాను ఎగరవేశారు



# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



**రామకృష్ణాపూర్, ఆగస్ట్ 15(జనంసాక్షి):** 80వ భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకలు రామకృష్ణాపూర్ పట్టణంలో ఘనంగా జరిగాయి. స్థానిక పోలీస్ స్టేషన్ లో పట్టణ ఎస్.ఐ. శ్రీధర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో చైర్ పర్సన్ డా.గొడిసెల సంధ్యారాణి జాతీయ జెండా ఎగురవేశారు. స్థానికంగా ఉన్న రాజకీయ పార్టీలు, యూనియన్ సంఘాల ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఐఎన్టియుసి యూనియన్ కార్యాలయంలో సంగ బుచ్చయ్య, రాజీవ్ చౌక్ లోని కాంగ్రెస్ పార్టీ జెండా వద్ద పట్టణ అధ్యక్షుడు ఒడ్నాల శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు కంబగోని సుదర్శన్ గౌడ్ జెండాను ఆవిష్కరించి పట్టణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. పెయింటింగ్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గౌరవ అధ్యక్షులు గాండ్ల సమ్మయ్య జెండాను ఆవిష్కరించారు. ప్రెస్ క్లబ్ క్యాతనపల్లి అధ్యక్షుడు పిలుమల్ల గట్టయ్య జాతీయ జెండాను ఎగరవేశారు. పట్టణం లోని పాఠశాలల్లో సెయింట్ జోసెఫ్ డైరెక్టర్ సల్ల రమేష్, సెయింట్ జాన్స్ డైరెక్టర్ పొన్నాల వినయ్, తవక్కల్ కరెస్పాండంట్ అబ్దుల్ అజీజ్, సెయింట్ అల్ఫోన్సా ప్రిన్సిపాల్ సిస్టర్ బెస్సి, ఎస్.ఆర్.కే.హెడ్ మాస్టర్ ఉప్పలయ్యలు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు, పలు సంఘాల నాయకులు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాటంలో ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగాల ఫలితమే నేడు స్వతంత్ర దినోత్సవంగా వేడుకలను జరుపుకుంటున్నామని తెలిపారు. నేటి తరం యువతి యువకులు స్వతంత్ర పోరాట యోధుల ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో స్వాతంత్ర దినోత్సవం




**బెల్లంపల్లి, ఆగష్టు 15, (జనంసాక్షి)** బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో శనివారం 80వ భారత స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. స్వాతంత్రం కోసం కృషిచేసిన మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేశారు. దేశ సేవలో వారి భాగస్వామ్యాన్ని కొనియాడారు. అలాంటి మహనీయుల బాటలో మనమందరం నడిచి స్వాతంత్ర ఫలాలను పొందాలని సూచించారు. విద్యార్థిని విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత భవిష్యత్తును నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. కళాశాలలో స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమానికి ఈసారి విద్యార్థులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. జాతీయత ఉట్టిపడే పాటలు, ప్రసంగాలతో ఆకట్టుకున్నారు. తెలుగులో కవితా పఠనంతో కూడా జాతీయత భావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపాల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మేడ తిరుపతి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితమే స్వాతంత్రం

### బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్.

**బెల్లంపల్లి, ఆగష్టు 15, (జనంసాక్షి)** మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితమే మనదేశానికి స్వాతంత్రం వచ్చిందని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. శనివారం ఆయన బెల్లంపల్లి పట్టణంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించి, జాతీయ గీతాలాపన నిర్వహించి, స్వీట్లు పంపిణీ చేసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి రమేష్ తో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. బెల్లంపల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడ్డం వినోద్





మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే మన దేశానికి స్వాతంత్ర్యం లభించిందని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధుల సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని కోరారు. ఆంగ్లేయుల దాస్య శృంఖలాల నుంచి భరతమాత విముక్తి కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలకు అనుగుణంగా దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మున్సిపల్ చైర్మన్ దావస్వామి రమేష్, మున్సిపల్ కమిషనర్ తన్నీరు, కౌన్సిలర్లు, బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండి ప్రభాకర్ యాదవ్, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి మండల టాపర్గా మౌనికకు ఎల్కపల్లి సర్పంచ్ భక్తు రాంచందర్ ఆర్థిక ప్రోత్సాహం




**పెంచికల్ పేట్ ఆగస్టు 15,జనంసాక్షి )** మండలంలోని పెంచికల్ పేట్ మండలంలోని జడ్పీ. ఏస్ ఏస్ పాఠశాలలో 2025--26 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివి మండల స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మండల టాపర్గా నిలిచిన జాడి. మౌనికను స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎల్కపల్లి సర్పంచ్ భక్తు రాంచందర్ అభినందించారు. విద్యార్థుల్లో ప్రతిభను ప్రోత్సహించాలనే లక్ష్యంతో రూ.5,116/- నగదు ప్రోత్సాహకాన్ని మౌనికకు ఆమె తండ్రి సమక్షంలో భక్తు రాంచందర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మౌనికను అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి గ్రామానికి, మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా మరింత మంది విద్యార్థుల్లో స్ఫూర్తి కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయురాలు విజయ నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న ప్రిన్సిపల్ శకుంతల



**కడెం: ఆగస్టు 15 (జనం సాక్షి)** కడెం మండలం నచ్చన్ ఎల్లాపూర్ గ్రామంలోని సాంఘిక సంక్షేమ గురుకుల (పాఠశాల) కళాశాలకు చెందిన ప్రిన్సిపల్ శకుంతల 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్మల్ జిల్లా కలెక్టర్ భూవేష్ మిశ్రా, ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి, వేముల వీరేశం చేతుల మీదుగా ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు అనుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని పలువురు నాయకులు, గ్రామస్తులు, ఉపాధ్యాయులు విద్యార్థులు ప్రిన్సిపల్ శకుంతలకు అభినందనలు తెలియజేశారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో 80,వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని తహసీల్దార్, వెంకటేష్ ఘనంగా త్రివర్ణ పతాక జెండాను ఎగరావేశారు. మండలంలోని అన్ని ప్రభుత్వ, పాఠశాలల్లో, గ్రామపంచాయతి ల్లో, ఆసుపత్రి, ఫారెస్ట్, పోలీస్, అన్ని శాఖలు ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకున్నారు.

## ఘనంగా స్వాతంత్రం దినోత్సవ వేడుకలు



**లక్షెట్టిపేట ఆగస్టు 15 జనం సాక్షి** స్వాతంత్రం ఫలాలు పేదలకు అందేలా కృషి చేస్తున్నామని, ఎంతోమంది అమరుల త్యాగ ఫలితంగా మనకు స్వాతంత్రం వచ్చిందని అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు తొగరు రాజు పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని ఇటిక్యాల స్టేజీ వద్ద అంబేద్కర్ యువజన సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్రం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. ఎంతో మంది అమరవీరుల త్యాగల ఫలితమే నేటి స్వాతంత్ర్యమని అన్నారు. ప్రజాస్వామ్యం, భారత రాజ్యాంగం రక్షించుకోవడానికి నిరంతరం కృషి చేయాలనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడ్లూరి శివకుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెట్టెం శ్రీనివాస్ , గొల్ల కాంతయ్య, తోగరు కాంతయ్య, మాలెం చిన్నయ్య, గంగారం, దొంత చందు, నిమ్మ రవి, రత్నాకర్, సుంకే శంకర్, పెండెం అశోక్, పెట్టెం కొమురన్న, వెంకటేష్, సత్తయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుకు బాసటగా ప్రదీప్



**కాటారం ఆగస్టు 15 (జనం సాక్షి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల పరిధిలోని రేగుల గూడెం గ్రామపంచాయతీ ప్రభుత్వ పాఠశాలలో ఈరోజు జరిగిన పంద్రాగస్టు వేడుకల్లో అన్న వీణ ప్రదీప్ శారీరక వైకల్యం తన సేవా సంకల్పానికి అడ్డంకి కాదని నిరూపిస్తూ, సమాజ సేవలో ముందుంటున్న రేగులగూడెం గ్రామ పంచాయతీ ఆరవ వార్డు మెంబర్ అన్నీవేనా ప్రదీప్ మరోసారి తన ప్రత్యేకతను చాటుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గత విద్యా సంవత్సరంలో పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ప్రోత్సహిస్తూ నగదు బహుమతులు అందజేశారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మొదటి బహుమతిగా రూ.5,000, రెండో బహుమతిగా రూ.2,500 అందించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తమ ప్రతిభతో తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ప్రదీప్ ఆకాం క్షించారు.వైకల్యాన్ని బలహీనతగా కాకుండా సంకల్పానికి సవాలుగా తీసుకుని ముందుకు సాగుతున్న ప్రదీప్, తనకు చేతనైనంత మేరకు ప్రజలకు సేవ చేస్తూ, విద్యార్థులను ప్రోత్సహించడం ద్వారా ఆదర్శంగా నిలుస్తున్నారు. ప్రతిభను గుర్తించి ప్రోత్సహించే ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో మరింత ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని స్థానికులు అభినందించారు.లతన జీవితంలో ఎదురైన సవాళ్లను అధిగమిస్తూ.. ఇతరుల జీవితాల్లో వెలుగులు నింపాలనే తపనతో ముందుకు సాగుతున్న ప్రదీప్ సేవా స్ఫూర్తి పలువురికి ఆదర్శంగా నిలుస్తోంది.

## తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జెండా పండుగ



**జనగామ, ఆగస్టు15(జనంసాక్షి):**జనగామ జిల్లా కేంద్రంలో తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్(టీజేఏ)ఆధ్వర్యంలో జనగామ జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు నీల నరేష్ బాబు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జెండా పండుగ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిటైర్డ్ ఎంపిడిఓ పరంకుశం వెంకట నర్సయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు భాగిర్తి నరేష్, బొడ్డు రంజిత్, యువజన నాయకులు పండుగ తిరుపతి, గూడూరు అనిల్, కనకం పురుషోత్తం, యాకుబ్,సీనియర్ సిటీజన్స్ మైసయ్య, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చి దిద్దుదాం

### పాపయ్యపేట గ్రామ సర్పంచ్ బుర్ర సుదర్శన్ గౌడ్



**చెన్నారావుపేట, ఆగస్టు 15( జనం సాక్షి):** ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చి దిద్దుదామని పాపయ్యపేట గ్రామ సర్పంచ్ బుర్ర సుదర్శన్ గౌడ్ అన్నారు.శనివారం సెంటర్ ఫర్ పీపుల్ ఎస్ ఫారెస్ట్రీ సిపిఎఫ్ బెటర్ కాటన్ ఇన్నిటిటివ్ బిసిఐ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వినియోగించడం వల్ల కలిగే నష్టాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు 100 మందికి స్టీల్ ప్లేట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సారంగం, పంచాయతీ కార్యదర్శి రాజు, అనిత, సెంటర్ ఫర్ పీపుల్ ఫారెస్ట్రీ బీసిఐ ఉదయ్ కిరణ్, ఫీల్డ్ ఫెసిలిటేర్స్ శృతి, రమేష్, ప్రియాంక, తిరుపతి, గణేష్, రాజు, కుమారస్వామి, ఈర్య, సంతోష్, సందీప్ , శివరాజు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తా

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సమ్మయ్య గౌడ్



**కేసముద్రం,ఆగస్టు 15 (జనం సాక్షి):**సమ్మయ్య గౌడ్ యొక్క ప్రజాసేవ అనుభవాన్ని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి వినియోగించుకోవాలని మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి అన్నారు.స్థానికంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా నియమితులైన చిలువేరు సమ్మయ్య గౌడ్ ను పార్టీ శ్రేణులు ఘనంగా సన్మానించారు.ఈ మేరకు నాయకులు,కార్యకర్తల సమన్వయంతో పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని సమ్మయ్య గౌడ్ మాట్లాడారు.మున్సిపాలిటీ చైర్మన్ సునీత వెంకన్న,వైస్ చైర్మన్ అల్లం రమ నాగేశ్వరరావు,రావుల మురళి,నీలం దుర్గేష్,బండారు వెంకన్న,బండారి దయాకర్,ఓలం కృష్ణుడు,వసంతరావు,పోలపాక నాగరాజు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ అవార్డును అందుకున్న సిడిపిఓ రాధికరెడ్డి



**మహదేవపూర్:ఆగస్టు 15 (జనంసాక్షి):** స్వతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రములో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రాంగణంలో నిర్వహించిన స్వాతంత్రం దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ విప్ , మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యేన్నపుదు శ్రీనివాసరెడ్డి అధికారిక కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని నాలుగు మండలాలలో శిశుసంక్షేమ శాఖలోఉత్తమ సేవలందించినందున సేవలను గుర్తించిమహదేవపూర్ సిడిపిఓ అయిత రాధికరెడ్డికి జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నపురెడ్డి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ అవార్డు ను అందజేయడం జరిగింది. ఉత్తమ అవార్డును అందజేసిన ప్రభుత్వ విప్ శ్రీనివాస్ రెడ్డి.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కు సిడిపిఓ రాధిక కృతజ్ఞతలు తెలిపారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న ఉద్యోగులు, అధికారులు



**వెంకటాపూర్ (రామప్ప ),ఆగస్టు 15(జనం సాక్షి ):**-80వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని పురస్కరించుకొని ములుగు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వెంకటాపూర్ మండలంలోని వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులకు మంత్రి సీతక్క చేతుల మీదుగా ఉత్తమ అవార్డులు అందుకున్నారు.తహసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తున్న రవీందర్ తో పాటు ఓఎస్ అబ్దుల్ రహీమ్ లు తమ ఉద్యోగులుగా అవార్డు దక్కించుకున్నారు. అదేవిధంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న దశరథ్, ఈసీ సురేష్ లు అవార్డు అందుకున్నారు. అంతేకాకుండా మైనార్టీ కాలేజీ ప్రిన్సిపల్ వందన సైతం మంత్రి సీతక్క చేతుల మీదుగా ఉత్తమ ప్రిన్సిపాల్ గా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఉత్తమ అవార్డు అందుకున్న అధికారులకు, ఉద్యోగులకు మండల ప్రజలు అభినందనలు తెలియజేశారు.

## మల్హర్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**మల్హర్,ఆగస్టు 15( జనం సాక్షి):**మల్హర్‌రావు మండల వ్యాప్తంగా శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ జెండాలను ఆవిష్కరించి, స్వా తంత్ర్య సమరయోధుల పోరాటాలను, త్యాగాలను స్మరించుకున్నారు. మండల కేంద్రమైన తాడిచర్ల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కె. రవి కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించగా, కొయ్యూరు ఎస్ఐ మహేందర్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఆధ్వర్యంలో పతాకావిష్కరణ నిర్వహించారు. తాడిచర్ల పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ ఇప్ప మొండయ్య మువ్వన్నెల జెండాను ఎగురవేశారు.ఆయా కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ మల్హర్ రావు, సర్పంచ్‌లు, పీఏసీఎస్ డైరెక్టర్లు, కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలకు చెందిన రాజకీయ పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులు, హమాలీ కార్మిక సంఘాలు, ప్రభుత్వ ఆసుపత్రి, జూనియర్ కళాశాల, పాఠశాలల్లో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు జంగిడి శ్రీనివాస్, కొండ రాజమ్మ, బండారి నర్సింగం, గడ్డం క్రాంతి, మేకల రాజయ్య, బెల్లం కొండ జ్యోస్న సరిన్ రావు,ఉప సర్పంచులు బొబ్బిలి రాజు, తాళ్ల రవీందర్, సవేందర్ ఆయా పాఠశాలల విద్యార్థులు, సిబ్బంది మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య స్ఫూర్తి... దేశభక్తి చాటుతూ జాతీయ జెండా ఆవిష్కరణ



**పరకాల, ఆగస్టు 15,(జనం సాక్షి):** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పరకాల పట్టణంలో నిర్వహించిన వేడుకల్లో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.జాతీయ జెండాకు ఆవిష్కరించిన అనంతరం జెండాకు గౌరవ వందనం సమర్పించి, దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన మహనీయులను స్మరించుకున్నారు. అనంతరం ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే మనం నేడు స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుతూ అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని, యువత దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ జెండాకు తమ గౌరవాన్ని చాటారు.

## ఘనంగా స్వాతంత్రం దినోత్సవ వేడుకలు

### రెపరెపలాడిన మువ్వెన్నెల జెండా



**మహదేవపూర్: ఆగస్టు 15 (జనంసాక్షి)** స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం రోజున 80స్వాతంత్రం దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులు కట్కంఅశోక్ శనివారం జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అదేవిధంగామండల కేంద్రంలోని పలు ప్రభుత్వ ప్రైవేటు గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రభుత్వ పాఠశాలల్లో జాతీయజెండాను ఆవిష్క రించారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు యూత్ నాయకులు పలు శాఖల ప్రభుత్వ అధికారులు వివిధ పార్టీలకు చెందిన నాయకులు కుల సంఘాల నాయకులు స్వాతంత్రం దినోత్సవ జెండా ఆవిష్కరణ వేడుకల్లో పాల్గొన్నారు.

## ఉత్తమ హెడ్ కానిస్టేబుల్ విజయ్‌కు ప్రశంస



**నెన్నెల, ఆగస్టు 15 (జనం సాక్షి)** నెన్నెల పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న విజయ్ ఉత్తమ అధికారిగా గుర్తింపు పొందారు. విధి నిర్వహణలో నిజాయితీ, నిబద్ధతతో పాటు నిష్పక్షపాతంగా పనిచేస్తూ ప్రజల మన్ననలు పొందినందుకు ఆయనకు కలెక్టర్ కుమార్ దీపక్, ఉన్నతాధికారుల చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందజేశారు. ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ విధుల్లో ప్రతిభ కనబరిచినందుకు ఈ గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ విజయ్ మాట్లాడుతూ భవిష్యత్‌లో మరింత బాధ్యతతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు.

## సెయింట్ జోసెఫ్స్ పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**రామకృష్ణాపూర్, ఆగస్ట్ 15(జనంసాక్షి):** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రామకృష్ణాపూర్‌లోని సెయింట్ జోసెఫ్స్ హైస్కూల్‌లో శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో డైరెక్టర్ రమేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. విద్యార్థులు దేశభక్తిని చాటే సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గీతాలు, ప్రసంగాలతో ఆకట్టుకున్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశభక్తి, జాతీయ సమైక్యత, దేశాభివృద్ధిలో విద్యార్థులు భాగస్వాములు కావాలని వక్తలు సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చిత్తాపూర్‌లో జలసిరి జోరు ఫారంపాండ్ పనులకు శ్రీకారం



**నెన్నెల, ఆగస్టు 15, (జనం సాక్షి)** నెన్నెల మండలంలోని చిత్తాపూర్ గ్రామపంచాయతీలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జలసిరి కార్యక్రమంలో భాగంగా ఫారంపాండ్ పనులకు శ్రీకారం చుట్టారు. వీబీ-జీ రాంజీ పథకం కింద స్వయం సహాయక సంఘం మహిళ ధర్మాజీ గోవిందమ్మకు చెందిన చేనులో చేపట్టనున్న ఫారంపాండ్ పనులను సర్పంచ్ ఓరెం కమల, ఎంపీడీవో పూర్ణచందర్‌రావు ప్రారంభించారు. రైతులకు నీటి లభ్యతను మెరుగుపరచడంతో పాటు వర్షపు నీటిని ఒడిసిపట్టి వ్యవసాయానికి వినియోగించుకునేలా ఫారంపాండ్‌ల నిర్మాణానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్తాపూర్, తెలంగాణ వివో అధ్యక్షురాళ్లు, ఉప సర్పంచ్, ఎంపీఓ శ్రీనివాస్, ఏపీఓ నరేష్, ఈసీ స్వామి, టెక్నికల్ అసిస్టెంట్ అశ్విని, పంచాయతీ కార్యదర్శి స్రవంతి, ఫీల్డ్ అసిస్టెంట్, వివోఏలు పాల్గొన్నారు.

## అర్హులందరికీ రేషన్ కార్డులు అందేలా చర్యలు

### తహసీల్దార్ ఉపేందర్



**సిరికొండ ఆగస్టు 15 (జనంసాక్షి ):** అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తహసీల్దార్ ఉపేందర్ అన్నారు. శనివారం సిరికొండ మండల కేంద్రంలో నూతన డిజిటల్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిజిటల్ రేషన్ కార్డులతో లబ్ధిదారులకు ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా అవసరమైన నిత్యావసర సరుకులు అందడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సులభంగా పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. అర్హత ఉన్నప్పటికీ రేషన్ కార్డు లేని కుటుంబాలను గుర్తించి వారికి కూడా కార్డులు అందించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రజలు రేషన్ కార్డులను జాగ్రత్తగా భద్రపరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొడ్డు దత్తాత్రి, ఉపసర్పంచ్ తోకల రాజు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కంచం లక్ష్మణ్, మైనారిటీ చైర్మన్ ఎండీ రంజాన్, ఐ ఎన్ టి యు సి అధ్యక్షుడు జెల్ల సతీష్, సీనియర్ అసిస్టెంట్ ఉమాదేవి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వర్, జీపీఓ రాజేందర్, రేషన్ డీలర్ రాథోడ్ జైపాల్, గ్రామస్తులు షేక్ ఐదార్, మజ్జు, నిశ్రత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవలో ఉత్తమ ప్రతిభ : ఎస్సై విక్రమ్‌కు అవార్డు



**సిరికొండ ఆగస్టు 15 (జనంసాక్షి ):** విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిరికొండ ఎస్సై విక్రమ్‌కు ఉత్తమ సేవా అవార్డు దక్కింది. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ చేతుల మీదుగా ఎస్సై విక్రమ్ అవార్డును అందుకున్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు శాంతిభద్రతల పరిరక్షణలో సమర్థవంతంగా విధులు నిర్వహించినందుకు ఈ అవార్డుకు ఎంపిక చేశారు. ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ పోలీస్ సేవలను అందించడంలో ఎస్సై విక్రమ్ కనబరిచిన ప్రతిభను అధికారులు గుర్తించారు. అవార్డు అందుకోవడంతో సిరికొండ పోలీసు సిబ్బంది, స్థానికులు అభినందనలు తెలిపారు.

## నెన్నెల తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**నెన్నెల ఆగస్టు 15 (జనం సాక్షి)** నెన్నెల తహసీల్దార్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో పూర్ణచందర్ రావు, ఎంఈవో చంద్రశేఖర్, వైద్యాధికారి లక్ష్మణ్, ఎస్సై జగదీశ్వర్ రెడ్డి, రేంజ్ అధికారి దయాకర్, ఏవో సృజన, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మధుమోహన్ పాల్గొన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గట్టు మల్లేష్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పంజాల విద్యాసాగర్ గౌడ్, బీజేపీ అధ్యక్షుడు అంగలి శేఖర్, టీడీపీ అధ్యక్షుడు గణేష్ సింగ్, సర్పంచ్ ఇబ్రహీం, పీఏసీఎస్ చైర్మన్ మేకల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. నెన్నెల మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లోనూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## సిరికొండలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు




**సిరికొండ ఆగస్టు 15 (జనంసాక్షి ):** మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పంచాయతీలు, పాఠశాలలు, రాజకీయ పార్టీల కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో ఇన్‌చార్జి తహసీల్దార్ ఉపేందర్, ఎంపీడీవో కార్యాలయంలో సంతోష్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై విక్రమ్ పతాకావిష్కరణ చేశారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు.

## ఘనంగా స్వతంత్ర దినోత్సవం

### జెండాకు వందనం చేస్తున్న సీఐ రమణమూర్తి




**లక్షెట్టిపేట, ఆగస్టు 15 జనం సాక్షి** 80వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని లక్షెట్టిపేట పట్టణంతో పాటు మండలంలోని అన్ని ప్రబుత్వ కార్యాలయాలతో పాటు ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలలు, కళాశాలల్లో అదే విధంగా వివిధ పార్టీల సంఘాల ఆధ్వర్యంలో శనివారం మువ్వన్నల జెండా రెపరెపలాడింది. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో దిలీప్ కుమార్, న్యాయస్తానంలో జూనియర్ సివిల్ జడ్జ్ కాసమల్ల సాయికిరణ్, పోలీస్ స్టేషన్లో సీఐ రమణ మూర్తి, మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ విజయ్ కుమార్, ఎంపీడీవో కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి , సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఎస్ఆర్వో నిర్మల, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో శ్రీకాంత్, 30పడకల ఆసుప త్రిలో సూపరిండెంట్ డాక్టర్ ఆకుల శ్రీనివాస్, వెంకట్రావుపేట పీహెచ్సీలో డాక్టర్ సమత ఆయా కార్యాలయాల ముందు జాతీయ జెండాలను ఎగురవేసారు. ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో ప్రదానోపాధ్యాయులు జెండా ఎగురవేయడంతో పాటు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు.

## కెరమెరి ఎఫ్ఆర్వో మజారుద్దీన్‌కు ఉత్తమ ప్రతిభ అవార్డు



**కెరమెరి, ఆగస్టు 15(జనంసాక్షి)** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా అటవీ శాఖలో విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన కెరమెరి ఫారెస్ట్ రేంజ్ అధికారి మజారుద్దీన్‌కు ఉత్తమ ప్రతిభ అవార్డు దక్కింది. అటవీ సంరక్షణ, వన్యప్రాణుల రక్షణలో ఆయన చూపిన అంకితభావం, సేవలను గుర్తిస్తూ ఎఫ్డీపీటీ శాంతారాం ఈ అవార్డును ఆయనకు అందజేశారు. అటవీ ప్రాంతాల పరిరక్షణలో, అక్రమ కార్యకలాపాల నియంత్రణలో మజారుద్దీన్ పోషించిన పాత్రను ఉన్నతాధికారులు ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారులు, సిబ్బంది ఆయనను అభినందించారు. ఇలాంటి గుర్తింపులు అటవీ ఉద్యోగుల్లో మరింత బాధ్యత, ఉత్సాహాన్ని పెంపొందిస్తాయని అధికారులు పేర్కొన్నారు.

# పేదల ఇంట సన్న బియ్యం.. చేతిలో స్మార్ట్ రేషన్ కార్డు

## ఆకలి లేని తెలంగాణే ప్రభుత్వ లక్ష్యం



**ములుగు ప్రతినిధి,ఆగష్టు 15(జనం సాక్షి).**:పేదల ఆకలి తీర్చుటకు, ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి ఆహార భద్రత కార్డులు మంజూరు చేస్తున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం ములుగు జిల్లా కేంద్రంలోని తంగేడు మైదానంలో నిర్వహించిన పీవీసీ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరై జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తో కలిసి లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, పేద కుటుంబాలు కూడా నాణ్యమైన సన్న బియ్యంతో రెండు పూటలా కడుపునిండా భోజనం చేయాలనే సంకల్పంతో ప్రజా ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. పేద, ధనిక అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ నాణ్యమైన బియ్యం తినాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని పేర్కొన్నారు. సన్న బియ్యం ప్రయోజనం ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి అందాలంటే రేషన్ కార్డు కీలకమని, అందుకే అర్హులైన పేద కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులను ప్రభుత్వం మంజూరు చేస్తోందన్నారు. గతంలో రేషన్ కార్డుల కోసం ఎంతోమంది పేదలు ఎదురుచూశారని, ప్రజా ప్రభుత్వం అర్హులైన కుటుంబాలను గుర్తించి వారికి రేషన్ కార్డులు అందించే ప్రక్రియను వేగవంతం చేసిందన్నారు. రేషన్ కార్డు కేవలం బియ్యం పొందేందుకు మాత్రమే కాకుండా ఆరోగ్యశ్రీ తో పాటు పలు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందేందుకు ఉపయోగపడుతుందని మంత్రి తెలిపారు. అర్హత ఉన్నప్పటికీ రేషన్ కార్డు లేని పేద కుటుంబాలను గుర్తించి వారికి ముందుగా కార్డులు అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ



వహించాలని మంత్రి ఆదేశించారు. ఆర్థికంగా స్థిరంగా ఉన్నవారి కంటే నిజమైన పేదలు, నిరుపేద కుటుంబాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కొనుగోలు శక్తి లేని కుటుంబాలకు ప్రభుత్వ సహాయం ముందుగా అందాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చాలామంది పేదలకు ఏ పథకానికి ఎలా దరఖాస్తు చేసుకోవాలి, ఎవరిని సంప్రదించాలి అనే విషయాలపై అవగాహన కల్పిస్తూ వారికి అధికారులు మార్గదర్శకులుగా ఉండాలని మంత్రి సూచించారు. తహసీల్దార్లు, ఎంపీడీఓలు, రేషన్ డీలర్లు, పంచాయతీ కార్యదర్శులు, స్థానిక ప్రజాప్రతినిధులు బాధ్యత తీసుకొని అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. రేషన్ కార్డులతో పాటు ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. మహిళలందరూ స్వయం సహాయక సంఘాల్లో చేరి ప్రభుత్వం కల్పిస్తున్న ఆర్థిక అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారుఅర్హులైన ఒంటరి మహిళలు, వితంతువులకు పింఛన్లు అందించడంతో పాటు తలసేమియా బాధితులకు కూడా పింఛన్ సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. పేదల కష్టాలు, కన్నీళ్లు తుడిచి వారి జీవితాల్లో భరోసా కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు, ఆర్డీవో కృష్ణవేణి, సివిల్ సప్లై అధికారి షా ఫైజల్ హుస్సేని, డి యం కృష్ణవేణి, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, సంబధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధారం కోల్పోయిన కుటుంబాలకు ఆర్థిక భరోసా

## 1,318 కుటుంబాలకు రూ.2.39 కోట్ల ఆర్థిక సహాయం

**ములుగు ప్రతినిధి,ఆగష్టు 15(జనంసాక్షి).**నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్ ద్వారా కుటుంబానికి ప్రధాన ఆర్థిక ఆధారంగా ఉన్న వ్యక్తిని కోల్పోయిన నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తుందని, మహిళా స్వయం సహాయక సంఘాల ఆర్థిక సాధికారత లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. శనివారం తంగేడు మైదానంలో నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్ కింద కుటుంబానికి ప్రధాన ఆర్థిక ఆధారంగా ఉన్న వ్యక్తిని కోల్పోయిన ములుగు జిల్లాలోని 1,318 నిరుపేద కుటుంబాలకు మొత్తం రూ. 2 కోట్ల 39 లక్షల ఆర్థిక సహాయం, 765 మహిళా స్వయం సహాయక సంఘాలకు రూ. 72 కోట్ల 50 లక్షల బ్యాంక్ లింకేజీ రుణాలకు సంబంధించిన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ, కుటుంబానికి ఆర్థిక ఆధారంగా ఉన్న వ్యక్తిని కోల్పోయి



ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలిచేందుకు నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబన, స్వయం సహాయక సంఘాల బలోపేతమే లక్ష్యంగా బ్యాంక్ లింకేజీ రుణాలను అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ ఆర్థిక సహాయం ద్వారా మహిళా సంఘాలు తమ జీవనోపాధి కార్యకలాపాలను విస్తరించుకొని, కుటుంబ ఆదాయాన్ని పెంచుకోవడంతో పాటు ఆర్థికంగా మరింత స్వయం సమృద్ధి సాధించాలని లబ్ధిదారులకు సూచించారు.

## పోలీస్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసు అధికారులు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల సేవలను స్మరించుకోవాలని అన్నారు. వారి త్యాగాల స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ దేశ సేవకు అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. పోలీసు శాఖ ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో కీలక బాధ్యత నిర్వహిస్తుందని తెలిపారు. ప్రజలతో సన్నిహితంగా ఉంటూ వారి సమస్యలను గౌరవంగా విని చట్టపరంగా వేగంగా పరిష్కరించాలని అధికారులు, సిబ్బందికి సూచించారు. అనంతరం విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందికి ఎస్పీ ప్రశంసా పత్రాలు అందజేశారు. అధికారులు, సిబ్బందికి మిఠాయిలు పంపిణీ చేసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, ఏవో ఫర్హానా, ఆర్ఐలు, డిపిఓ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఐడిఓసి కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఐడిఓసి కార్యాలయంలో శనివారం వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ, వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్యాభివృద్ధికి ప్రోత్సాహంగా ప్రభుత్వ పాఠశాలలకు చెందిన పలువురు విద్యార్థులకు కలెక్టర్ నోట్ బుక్స్ పంపిణీ చేశారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిఆర్వో వసంత కుమారి, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటనను జయప్రదం చేయాలి

### కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రజాప్రతినిధులు



**వరంగల్ ఆగస్ట్15: (జనం సాక్షి )**గోవిందరావుపేట లముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చల్వాయిలో పైడాకుల కృష్ణమూర్తి. మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకట కష్ణ. పసర లో పిఎసిఎస్ చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డిలో శనివారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రతి కార్యకర్త మరికొందరు కార్యకర్తలతో కలిసి పర్యటన జయప్రదం లో పాలుపంచుకోవాలని సూచించారు. కార్యక్రమం ముగిసేంతవరకు కార్యకర్తలు విజయోత్సవంతో పాల్గొని మంత్రి సీతక్క. మన్నాలను పొందాలని పేర్కొన్నారు. విస్తృతస్థాయి సమావేశాల్లో ఆయా గ్రామ కమిటీల నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**నల్లబెల్లి, ఆగస్టు 15 (జనంసాక్షి):** నల్లబెల్లి మండలంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలతో పాటు గ్రామాల్లోనూ జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ముప్పు కృష్ణ, ఎంపీడీవో కార్యాలయంలో సూపరింటెండెంట్ మహమ్మద్ అబిద్ అలీ, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై సాయి ప్రసన్నకుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. బీజేపీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు తడుక వినయ్ గౌడ్ జెండాను ఎగురవేశారు. అలాగే గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ నాగేల్లి జ్యోతి ప్రకాష్, రైతు వేదికలో ఏవో బన్న రజిత, మండల మదర్ తెరిసా సమైక్య కార్యాలయంలో అధ్యక్షురాలు జంగిలి మమత త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు స్వాతంత్ర్య సమరయోధుల సేవలను కొనియాడారు.

## సమరయోధుల త్యాగాలు చిరస్మరణీయమైనవి

### వరంగల్ లో జాతీయ జెండా ఆవష్కరణ

**వరంగల్ ఈస్ట్, ఆగస్టు 15 (జనం సాక్షి)** భారత స్వాతంత్ర పోరాటంలో ఎన్నో త్యాగాలు చేసినటువంటి నేతలు చిరస్మరణీయులని మాజీ మేయర్, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు గుండా ప్రకాష్ రావు అన్నారు. నగరంలోని ఆర్యవైశ్య సంఘం భవనం వద్ద శనివారం 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం ప్రకాష్ రావు మాట్లాడారు. స్వాతంత్ర ఫలాలను అందరూ సమానంగా అనుభవిస్తూ అభివృద్ధి పదంలోకి నడవాలని కోరారు. అంతేకాకుండా తమ పట్టణ ఆర్యవైశ్య సంఘం ద్వారా చేస్తున్నటువంటి వివిధ సేవా కార్యక్రమాలను, పలు పథకాలను ఆయన వివరించారు. ఈ సందర్భంగా పలు రకాల సేవలు అందిస్తున్నటువంటి రవ్వ కృష్ణమూర్తి, పాలరపు సద్గుణ, పుల్లూరి శ్రీధర్, కొమురవెల్లి శివకుమార్ శ్రీలత తదితరులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మల్యాల వీర మల్లయ్య, కొమురవెల్లి పాపారావు, పాలరపు కృష్ణమూర్తి, గుండా సంతోష్, గందే గోవిందరాజులు, ఏలిశాల ఆనంద్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు



ములుగు ఆగస్ట్15( జనం సాక్షి): శనివారం నాడు కాసిందేవ్ పేట గ్రామంలో ప్రభుత్వ,ప్రైవేటు కార్యాలయాలలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కాసిం దేవ్ పేట గ్రామపంచాయతీ కార్యాలయం నందు సర్పంచ్ బుక్క సుమలత అమర్ సింగ్. ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించినారు. కార్యక్రమం అనంతరం మిఠాయి పంపకం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుదర్శన్, గ్రామ కార్యదర్శి అనిత, గ్రామపంచాయతీ సిబ్బంది,పలువురు గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొని స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు.

# తాండూర్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**తాండూర్, ఆగస్టు 15(జనం సాక్షి)** మంచిర్యాల జిల్లా :తాండూర్ మండలంలో 80 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం తాండూర్‌లో ఘనంగా నిర్వహించారు. మండలంలో ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో జాతీయ జెండా త్రివర్ణ పథకాన్ని ఎగురవేశారు. అధికారులు, నాయకులు ప్రజలకు స్వీట్లు పంచారు.స్వాతంత్ర్యం రావడానికి అమరులైన స్వతంత్ర సమరయోధులను ఈ సందర్భంగా గుర్తు చేసుకుని వారికి నివాళులర్పించారు. జాతీయ గీతాన్ని విద్యా భారతి హై స్కూల్ విద్యార్థులు ఆలపించారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ జ్యోత్స్న, మండల పరిషత్ కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ అంజయ్య, వ్యవసాయ శాఖ కార్యాలయంలో సుష్మ, మండల విద్యా వనరుల కేంద్రంలో ఎంఈవో శ్రీనివాస్,సహకారం సంఘం కార్యాలయంలో చైర్మన్ దత్తుమూర్తి, సర్కిల్ కార్యాలయంలో సిఐ దేవయ్య, తాండూర్ మాదారం పోలిస్టేషన్‌లో ఎస్ఐలు ప్రసాద్ రావు, సౌజన్య, ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ ఝాన్సీ, పశువైద్య శాలలో డాక్టర్ నరసింహారావు , విద్యా భారతి హై స్కూల్ లో పాఠశాల వ్యవస్థాపకులు అగమారవు, తాండూర్ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్,తంగళ్ళపల్లి హైస్కూల్లో ప్రధానోపాధ్యాయులు మల్లేశం, కస్తూర్బా పాఠశాలలో ఎస్ఓ కవిత, జ్యోతిబాపూలే పాఠశాలలో ప్రిన్సిపాల్ నాగేంద్ర ,ఆటో డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు అబీబ్ పాషా, మండలంలోని గ్రామాల్లో,చౌరస్తాలాలో, కాంగ్రెస్, బీఆర్ఎస్, బిజెపి, పార్టీల నాయకులు వారివారి కార్యాలయాల్లో జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, అయా పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ నంబర్ ప్లేట్‌తో తిరుగుతున్న వారికి అరెస్ట్





**నేరడిగొండ ఆగస్టు15 (జనంసాక్షి):** మోటారు వాహనాల చట్టం ఉల్లంఘించి వాహనం నడిపితే చట్టరీత్యా చర్యలు తప్పవని ఇచ్చోడ సీఐ సి హెచ్ రమేష్ పేర్కొన్నారు.మండలంలోనిబోథ్ ఎక్స్ రోడ్డు వద్ద వాహనాల తనిఖీ చేపడుతుండగా నకిలీ నంబర్ ప్లేట్ అమర్చిన ద్విచక్ర వాహనాన్ని నడుపుతున్న వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేసి, వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.శనివారం నేరడిగొండ పోలీసుల కథనం ప్రకారం శుక్రవారం రోజున సాయంత్రం సమయంలో బోథ్ ఎక్స్ రోడ్డు వద్ద సిబ్బందితో కలసి వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా,బోథ్ వైపు నుండి ఇచ్చోడ వైపు వెళ్తున్న హీరో స్ప్లెండర్ ప్లస్ (ఏపి 25ఎల్ 9651) బైక్‌ను తనిఖీ చేశారు. వాహనానికిసంబంధించిన సరైన పత్రాలు చూపించకపోవడంతో వాహనం ఇంజిన్ నంబర్ (నెం.02ఏ18ఈ29774), ఛాసిస్ నంబర్ (నెం.05జి ఏఏఎఫ్05850)ల ఆధారంగా పరిశీలించగా, ఆ వాహనం అసలు రిజిస్ట్రేషన్ నంబర్ ఎపి 25 ఎల్9651 కాదని,మోటార్ సైకిల్ ఇంజిన్ నంబర్ నెం.02ఎ18ఈ29774, ఛాసిస్ నంబర్ నెం.02ఎ20ఎఫ్30939 నమోదు కాలేదని తేలింది.విచారించగా సదరు వ్యక్తి ఇస్లాంపుర కాలనీ,ఇచ్చోడ గ్రామానికి చెందిన షేక్ నజీర్ (35) అని తేలింది.ఇతడు నేరడిగొండకు చెందిన కలీమ్ అనే వ్యక్తి వద్ద రూ.10 వేలకు ఈ బైక్‌ను కొనుగోలు చేసి,అసలు వివరాలు దాచిపెట్టి,నకిలీ నంబర్ ప్లేట్ (ఏపి25ఎల్ 9651) అమర్చి మోసపూరితంగా నడుపుతున్నట్లు ఒప్పుకున్నాడు. మోటారు వాహనాల చట్టం ఉల్లంఘించి,నకిలీ నంబర్ ప్లేట్‌తో వాహనం నడుపుతూ మోసానికి పాల్పడినందుకు షేక్ నజీర్‌పై కేసు నమోదు చేసి,నేరడిగొండ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలించి నట్లు ఇచ్చోడ సర్కిల్ ఇన్స్పెక్టర్ సి హెచ్ రమేష్ తెలిపారు.అలాగే ఒక మోటార్ సైకిల్ ని రావడం చూసి అపితనిఖీ చేయగా అతని వద్ద ఎలాంటి పత్రాలు లేవు,పరిశీలించాగా అసలు రిజిస్ట్రేషన్ నంబర్ ఏ పి01జి7659 కాగా, అతను ఉద్దేశపూర్వకంగా నకిలీ నంబర్ ప్లేట్ ఎపి017659ని అమర్చాడని గుర్తించారు. వెంటనే నిందితుడు అయిన బోథ్ మండలం పొచ్చేర గ్రామానికి చెందిన కొండ రాజును మోటార్ సైకిల్ ని స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలించినట్లు పేర్కొన్నారు.

# కెరమెరి మండలంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కెరమెరి,ఆగస్టు 15(జనంసాక్షి)** దేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని కెరమెరి మండలంలో అధికారులు, ప్రజాప్రతినిధులు ఉత్సాహంగా జరుపుకున్నారు. పోలీస్ స్టేషన్లో ఎస్సై శ్రీకాంత్ జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. పోలీసు సిబ్బంది పరేడ్ నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేక అధికారి వెంకట్ జాతీయ జెండాను ఎగరవేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేర్చడమే లక్ష్యమని, అందరూ దేశ సేవలో భాగస్వాములు కావాలని సందేశమిచ్చారు. ఎమ్మార్వో కార్యాలయంలో తహసీల్దార్ నాగార్జున గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తుచేసుకుంటూ, అవినీతి రహిత పాలనకు కృషి చేస్తామని తెలిపారు. అదేవిధంగా వివిధ రాజకీయ పార్టీ కార్యాలయాల్లో, మండలంలోని ఇతర ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీలు, పాఠశాలలు, ఆసుపత్రులు,అంగన్వాడీ కేంద్రాల్లోనూ జెండా వందన కార్యక్రమాలు జరిగాయి. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు దేశభక్తి పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమాల్లో అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొని జాతీయ గీతంతో వేడుకలను ముగించారు.

















# ఘనంగా జెండా పండుగ వేడుకలు



**కడెం: ఆగస్టు 15(జనం సాక్షి)** కడెం మండలంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ జెండా పండుగ వేడుకలు ఆయా ప్రభుత్వ, ప్రైవేటు అధికారులు నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవన్నీ పురస్కరించుకొని ఈ సందర్భంగా మండల తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఖాజా మోహినుద్దీన్, ఎంపీడీవో అరుణ, ఎస్సై సాయికిరణ్, నచ్చన ఎల్లాపూర్ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ శకుంతల, జెడ్ పి హెచ్ ఎస్ లింగాపూర్ ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొడ్డు గంగన్న, బిజెపి అధ్యక్షుడు కాశ వేణి శ్రీనివాస్ యాదవ్, టిఆర్ఎస్ అధ్యక్షుడు నల్ల జీవన్ రెడ్డితోపాటు మండలంలోని ఆయా ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల అధికారుల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి స్వాతంత్ర్య సమరయోధుల ఫోటోలకి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించి, జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు దేశం కోసం చేసిన సేవల్ని కొనియాడారు. అనంతరం మిఠాయిలు పంచుకున్నారు.

## ఉత్తమ అవార్డు గ్రహీతగా తహసిల్దార్ కాజా మొహీనుద్దీన్



**కడెం: ఆగస్టు 15(జనం సాక్షి)** ఉత్తమ అవార్డు గ్రహీతగా కడెం మండల తహసిల్దార్ కాజా మొహినుద్దీన్ నిలిచారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్మల్ జిల్లా కలెక్టర్ భూవేష్ మిశ్రా, ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి, వేముల వీరేశం చేతుల మీదుగా ఉత్తమ తహసిల్దార్ అవార్డును శనివారం రోజున అందుకున్నారు. తాను ప్రజలకు చేసిన సేవలను గుర్తించి ఉత్తమ అవార్డు అందజేసినందున ఎంతో సంతోషించారు. ఈ సందర్భంగా మండలంలోని పలువురు నాయకులు, ప్రజలు, పలు అధికారులు అభినందనలు తెలియజేశారు.

## పంచాయతీ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు



**పెంచికల్ పేట్ ఆగస్టు 15(,జనంసాక్షి ),** మండలంలోని ఎల్కపల్లి గ్రామపంచాయితీ కార్యాలయం ఆవరణలో స్వాత్రంత్ర దినోత్సవం సందర్భంగా, రాయల్ ఫామ్ మొక్కలను సర్పంచ్ భక్తు. రాంచందర్, ఎంపీడీఓ, శ్రీనివాస్‌లు మొక్కలను నాటారు. పరిసరా ప్రాంతాల్లో మొక్కలను నాటడం వల్ల పర్యావరణ పరిరక్షణకు ఎంతగానో ఉపయోగ పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి విజయ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**బెల్లంపల్లి, ఆగస్టు 15, (జనంసాక్షి)** బెల్లంపల్లి పట్టణం, మండలంలో శనివారం 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బెల్లంపల్లి పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ మనోజ్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కృష్ణ, ఎంపీడీఓ కార్యాలయంలో ఎండీపీఓ మహేందర్, బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ పట్టణధ్యక్షురాలు దార కళ్యాణి, సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పట్టణకార్యదర్శి ఆడెపు రాజమౌళి, టీడీపీ పార్టీ ఆధ్వర్యంలో పట్టణాధ్యక్షుడు ఠాకూర్ మణిరామ్ సింగ్, అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండా విష్కరించి జాతీయ గీతం పాడి, జెండా వందనం చేశారు.

# ప్రజా సేవకు గుర్తింపు

**గూడూరు,ఆగస్టు15(జనంసాక్షి):**విధుల్లో అంకితభావం,ప్రజల పట్ల బాధ్యత,ప్రజల పట్ల సేవభావం,ఈ మూడు లక్షణాలను తన విధి నిర్వహణలో ఆచరణలో చూపిస్తూ ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న గూడూరు సీఐ వి.వినయ్ కుమార్ సేవలకు అరుదైన గౌరవం దక్కింది.రోడ్డు ప్రమాదాల్లో అమాయకుల ప్రాణాలు కోల్పోకుండా నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ.. హెల్మెట్ ప్రాధాన్యతను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు,గ్రామాలను దత్తత తీసుకుని అవసరమైన వారికి హెల్మెట్లు అందిస్తూ ప్రాణ రక్షణే లక్ష్యంగా ముందుకు సాగారు.యువత చెడు మార్గం పట్టకుండా నిరంతరం అవగాహన కల్పిస్తూ.. అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు కఠిన చర్యలు చేపడుతూ.. మాదక ద్రవ్యాల నిర్మూలనపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రజల భద్రత విషయంలో రాజీ లేకుండా,పోలీసు విధులను కేవలం ఉద్యోగంగా కాకుండా బాధ్యతగా, ప్రజా సేవగా భావిస్తూ ముందుకు సాగారు.అంతేకాదు.. గంగారం మండలంలోని ప్రతిష్టాత్మక పగిడిద్దరాజు జాతరలో ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టి, జాతరను సమర్ధవంతంగా నిర్వహించడంలో కీలకపాత్ర పోషించారు.ప్రజల భద్రత కోసం చేసిన విశేష సేవలను గుర్తించిన జిల్లా యంత్రాంగం 'బెస్ట్ ఎంప్లాయ్' అవార్డుకు సీఐ వి. వినయ్ కుమార్‌ను ఎంపిక చేసింది.స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా



కలెక్టర్ స్నేహ శబరిష్,ఎస్పి శబరిష్, ప్రభుత్వ విప్ రాంచంద్రు చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్న సీఐ వినయ్ కుమార్‌కు హృదయపూర్వక అభినందనలు.పదవి అందరికీ వస్తుంది.. కానీ పదవికి గౌరవం తీసుకురావడం కొందరికే సాధ్యం.ఉద్యోగం చేసే వారు ఎందరో.. ప్రజల కోసం పనిచేసే అధికారులు కొందరే.ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ముందుండే ఓ పోలీసు అధికారికి దక్కిన ఈ గౌరవం.. నిజమైన ప్రజా సేవకు లభించిన గుర్తింపు.సీఐ వినయ్ కుమార్ సేవా స్ఫూర్తి.. మరెందరో అధికారులకు ఆదర్శం కావాలి

# ఘనంగా దొంతుల శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

**టేకుమట్ల, ఆగస్టు 15( జనంసాక్షి ):**జిల్లా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్, మాతృశ్రీ ఫౌండేషన్ చైర్మన్ దొంతుల శ్రీనివాస్ జన్మదిన వేడుకలను టేకుమట్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా టేకుమట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ శ్రేణులు మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద దొంతుల శ్రీనివాస్ శాలువాతో ఘనంగా సత్కరించి, కేక్ కట్ చేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, ప్రజా సేవకు అంకితభావంతో పనిచేస్తున్న దొంతుల శ్రీనివాస్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు మరింత సేవ చేసే అవకాశాలు కలగాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వైనాల రవీందర్, మండల ప్రధాన కార్యదర్శి దాసారపు సదానందం, జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు ఆడెపు సంపత్, మండల ఉపాధ్యక్షులు మాదం కొమురయ్య, మోతె రాజమౌళి, బండి రవీందర్, మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్, బీసీ మండల అధ్యక్షులు తోడేటి కుమార్, వివిధ గ్రామాల సర్పంచులు కుర్రే మల్లయ్య, అంబాల కిరణ్, కూర వెంకట రాజిరెడ్డి, నాంపల్లి వీరేశం, దిలీప్ రెడ్డి, తోట సునీత--సాగర్, నేరెళ్ల



రామకృష్ణ, వంగ మమత--శ్రీధర్, మారం రచన--శ్రీకాంత్, గునిగంటి రజిని--మహేందర్ పాల్గొన్నారు.అలాగే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోట గట్టయ్య, కత్తి సంపత్, పోలు దాసరి రాజేశం, కొయ్యల చిరంజీవి, సంపత్ రావు, బండ రఘుత్వం రెడ్డి, వంగ నరేష్, కోరె చందు, స్వామిరావు, గునిగంటి మహేందర్, అంబేద్కర్ యువజన సంఘాల కన్వీనర్ అరుకొండ రాజయ్య, ఉపాధ్యక్షులు పరణంది రాములు, మండల యువజన అధ్యక్షులు అనిల్, జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి యశ్వంత్ రాజేందర్, గ్రామ శాఖ అధ్యక్షులు వెంకన్న, గజ్జి రమేష్, ఓదెలు, ఎడ్ల రమేష్, పంజాల రవి, మల్లేష్, సంగి రవి, అంబాల రమేష్ తదితరులు పాల్గొని దొంతుల శ్రీనివాస్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

# కాంగ్రెస్ వచ్చాకే సన్న బియ్యం

## ప్రతి గడప గడపకు సంక్షేమ పథకాలు

**వరంగల్ బ్యూరో, ఆగస్టు 15 (జనం సాక్షి) :**రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకనే ప్రతి పేద కుటుంబానికి సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభం అయ్యిందని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం వరంగల్ జిల్లాలో కిలా వరంగల్ లో శనివారం నిర్వహించారు. జిల్లాలోని 13 మండలాలకు చెందిన ఎంపిక చేసిన లబ్ధిదారులకు మంత్రి కొండా సురేఖ, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి చేతుల మీదుగా స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు.జిల్లా వ్యాప్తంగా 13 మండలాల్లో 2,96,929 రేషన్ కార్డులు ఉండగా, ఇందులో 2,96,029 కార్డులు ముద్రణ పూర్తయినట్లు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయి. జిల్లాలో మొత్తం 509 రేషన్ దుకాణాలు ఉన్నాయి. కాగా కొత్తగా సుమారు 29 వేల రేషన్ కార్డులు మంజూరైనట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు.ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేపడుతున్నట్లు తెలిపారు. గతంలో రేషన్ పుస్తకాలు తీసుకెళ్లి సరుకులు పొందే పరిస్థితి ఉండేదని, ఆ విధానంలో అర్హులైన నిరుపేదలకు పూర్తిస్థాయిలో ప్రయోజనం అందేది కాదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుపేదలకు సన్నబియ్యం అందించాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనను అమలు చేయడం చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. ఒక్క బియ్యం గింజ కూడా వృథా కాకుండా



అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ అందేలా స్మార్ట్ కార్డులను సిద్ధం చేశామని తెలిపారు.అంత్యోదయ కార్డుదారులకు 35 కిలోల బియ్యం అందిస్తున్నట్లు చెప్పారు. ఆహార భద్రత కార్డు పొందేందుకు పట్టణ ప్రాంతాల్లో కుటుంబ వార్షిక ఆదాయం రూ.2 లక్షల్లోపు ఉండాలనే నిబంధన ఉందన్నారు. సుమారు 9 లక్షల మందికి సన్నబియ్యం అందిస్తున్నామని, 87 శాతం మంది డీలర్లు ప్రతి నెలా బియ్యం పంపిణీ చేస్తున్నారని వివరించారు.తొలిసారి రేషన్ కార్డు ఖానాపూర్ మండలం బుధరావుపేట గ్రామానికి చెందిన స్వాతి మాట్లాడుతూ తనకు తొలిసారిగా రేషన్ కార్డు మంజూరైందని తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డు అందుకోవడం ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ అదనపు కలెక్టర్లు సంధ్యారాణి, వై వి గణేష్, ఆర్డీవో సుమ, కిలా వరంగల్, గీసుకొండ తహసీల్దార్లు శ్రీకాంత్, ఇక్బాల్, రియాజ్, గ్రంథాలయ చైర్మన్ మీసాల ప్రకాష్, మేరు సంఘం చైర్మన్ వెంకట్రాజం, వరంగల్ జిల్లా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు మోహన్ నాయక్, వరంగల్ మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు గజ్జె గోవర్ధన్, కిలా వరంగల్ బాధ్యులు మంద మహేందర్, ఇతర మండలాల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు, రేషన్ డీలర్లు, అధికారులు, లబ్ధిదారులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఉత్తమ సర్పంచ్ అవార్డు అందుకున్న



**బచ్చన్నపేట ఆగస్టు 15 ( జనం సాక్షి):** గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామ సమస్యల మీద అభివృద్ధి మీద నిత్యం పనిచేస్తున్నందుకుగాను జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం పడమటి కేశపూర్ గ్రామ సర్పంచ్ ఎర్రోళ్ల విజయ సోములు ఉత్తమ సర్పంచ్ అవార్డు అందుకున్నారు. శనివారం ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో కలెక్టర్ సందీప్ కుమార్ చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నందుకు ఎంతో సంతోషంగా ఉందదని ఇకముందు ప్రజల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూగ్రామాభివృద్ధి కోసం సర్పంచ్ చేస్తున్న అంకితభావంతో కూడిన కృషికి దక్కిన నిజమైన గుర్తింపు ఇది అని భవిష్యత్తులో మన గ్రామం మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, మరిన్ని విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు

## ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**ఆత్మకూర్, ఆగస్టు 15 (జనం సాక్షి):** బీజేపీ ఆత్మకూర్ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మండల అధ్యక్షులు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ ఆత్మకూర్ మండల శాఖ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## ఎల్లాయ్యగూడెంలో దోమల మందు ఫాగింగ్

**చెన్నారావుపేట, ఆగస్టు15(జనం సాక్షి):** మండలంలోని ఎల్లాయ్యగూడెం గ్రామంలో దోమల మందును ఫాగింగ్ చేయించారు. శుక్రవారం రాత్రి గ్రామ సర్పంచ్ జినుకల కనకమల్లు గ్రామంలోని వీధులలో దోమల మందు ను



ఫాగింగ్ చేయించారు. గ్రామస్తులు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గొడిశాల వికాస్ గౌడ్, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలను నాటి విధిగా సంరక్షించాలి

**చెన్నారావుపేట, ఆగస్టు 15 ( జనం సాక్షి):** మొక్కలను నాటి విధిగా సంరక్షించాలని అమీనాబాద్ సొసైటీ చైర్మన్ మొగిలి వెంకట్ రెడ్డి అన్నారు. శనివారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని



అమీనాబాద్ సొసైటీ ఆవరణలో మొక్కలను నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. సందర్భంగా మొక్కలు నాటాక ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటడమే కాకుండా వాటిని కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అమీనాబాద్ గ్రామ సర్పంచ్ ధార రంజిత్, ఉప సర్పంచ్ బండి హరీష్, సొసైటీ మాజీ చైర్మన్ మురహరి రవి, డైరెక్టర్ లింగస్వామి, ధారావత్ భద్రు, వీరమ్మ, బిక్షపతి, సీఈఓ పులి రమేష్, సిబ్బంది ఎల్లయ్య, అశోక్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట నుండి గోవా యాత్ర బస్సు ప్రారంభం

**నర్సంపేట ఆగస్టు 15 (జనం సాక్షి):**తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో నుండి గోవా యాత్ర బస్సు బయలుదేరింది ఈ బస్సు హైదరాబాద్ నుండి హంపి, కుక్కే, దర్మస్థల, ఉడిపి, మురుడేశ్వర్, గోకర్ణ దర్శనాల అనంతరం గోవా పర్యటన ముగించుకుని 20వ



తేది రాత్రి వరకు నర్సంపేటకి చేరుకుంటుందని డిపో మేనేజర్ ఎం. సరస్వతి . తెలియ జేసారు.పర్యాటకులకు జాగ్రత్తలు తెలియజేసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డిపో సీనియర్ ట్రాఫిక్ సూపర్ వైజర్ కుమార్ , సూపర్ వైజార్ లు, పర్యాటకులుసంఖ్యలో పాల్గొన్నారు.

# మహనీయుల త్యాగ ఫలితమే దేశ స్వాతంత్ర్యం

- తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా నిలుపేందుకు ప్రభుత్వ కృషి.
- రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్, ప్రజా సంబంధాలు) హర్కర వేణుగోపాల్ రావు







**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 15, జనంసాక్షి** భారతదేశ స్వాతంత్ర సాధనలో అమరుల త్యాగాలు మరువలేనివని, ఎందరో మహనీయుల త్యాగాలు, వీరుల పోరాటాలు, దేశభక్తుల అచంచల సంకల్పం ఫలితంగా మనకు స్వాతంత్ర్యం సిద్ధించిందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్, ప్రజా సంబంధాలు) హర్కర వేణుగోపాల్ రావు అన్నారు. శనివారం నాడు 80వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మంచిర్యాల జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో ఏర్పాటు చేసిన స్వతంత్ర దినోత్సవ వేడుకలకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు, జిల్లా అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్ లతో కలిసి హాజరై పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతం, తెలంగాణ గీతాలాపనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ప్రగతి సందేశాన్ని అందించారు. తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు పెద్దపీట వేస్తూ విప్లవాత్మక మార్పులకు తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. పరిపాలనలో పారదర్శకతతో పాటు ప్రజలకు జవాబుదారీగా ఉండే ప్రజాస్వామిక వాతావరణాన్ని కల్పించిందని తెలిపారు . అనంతరం ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేసి వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించారు. జిల్లాలోని 892 స్వయం సహాయక సంఘాలకు సంబంధించిన 100 కోట్ల 10 లక్షల రూపాయల బ్యాంకు లింకేజీ చెక్కును మంచిర్యాల జిల్లా సమాఖ్య సభ్యులకు అందజేశారు. పి.ఎం.ఎఫ్.ఎం.ఈ. పథకంలో 18 మంది లబ్దిదారులకు 46 లక్షల 72 వేల 346 రూపాయల చెక్కును అందజేశారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ అలరించాయి. వేడుకలకు హాజరైన అధికారులు, ప్రముఖులు, మీడియా, ప్రజల కొరకు గ్యాలరీ, త్రాగునీరు, పారిశుద్ధ్యం ఇతర కార్యక్రమాల ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**దిలావర్‌పూర్, ఆగస్టు 15 (జనం సాక్షి):** దిలావర్‌పూర్ మండల వ్యాప్తంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో జాతీయ పతాకాలను ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు జాతీయ జెండాలతో ర్యాలీలు నిర్వహించారు. విద్యార్థులు దేశభక్తి నినాదాలు చేస్తూ గ్రామ పురవీధుల్లో ర్యాలీగా సాగారు. అనంతరం ఆయా గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

### మండల కేంద్రంలో ఘనంగా వేడుకలు

దిలావర్‌పూర్ మండల కేంద్రంలోని సమీకృత కార్యాలయాల ప్రాంగణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అరుణారాణి, తహసీల్దార్ కార్యాలయంలో అజీజ్ హమ్మద్ ఖాన్ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. చైతన్య సమాఖ్య కార్యాలయంలో అడ్డిగ బోస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఉత్తమ సేవలకు గాను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆయన ప్రశంసాపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ఆయనను అభినందించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై రవీందర్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు.

### దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

ఈ సందర్భంగా అధికారులు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం వారు చేసిన పోరాటం, త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. దేశ ఐక్యత, సమగ్రత, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. వేడుకల్లో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## నేతాజీ పబ్లిక్ స్కూల్‌లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**సారంగాపూర్,ఆగస్టు15(జనం సాక్షి).** 80 స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కొట్ల బి గ్రామంలోని నేతాజీ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించి నృత్య ప్రదర్శనలు ఇచ్చారు. శనివారం ఉదయం 8.30 గంటలకు ప్రారంభమైన ర్యాలీ గ్రామ విధులలో పిల్లలు ర్యాలీ చేస్తూ వారు చేసిన నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకున్నాయి .ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రేగుంట గంగాధర్, ప్రకాష్, సంతోష్, మోహన్, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## మువ్వన్నెల సంబరం ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు



**సిర్పూర్ టి, ఆగస్టు 15 (జనం సాక్షి) :** సిర్పూర్ మండలశీలో, మండల కేంద్రంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం నాడు అత్యంత వైభవంగా జరిగాయి. ప్రభుత్వ కార్యాలయాలు, వివిధ పాఠశాలల్లో జాతీయ పతాకాన్ని ఎగురవేసి ఘనంగా వందనం సమర్పించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సామాజిక చైతన్యం, అవగాహనపై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జూనియర్ సివిల్ జడ్జి ఉల్లం అజయ్, హాజరై జాతీయ పతాకాన్నిచేతబూని విద్యార్థులతో కలిసి ర్యాలీలో స్వయంగా పాల్గొన్నారు. వివిధ శాఖల కార్యాలయాల్లో ఆయా విభాగాల అధిపతులు తహశీల్దార్ కార్యాలయం తహశీల్దార్ రహీముద్దీన్, మండల పరిషత్ కార్యాలయం ఎంపీడీవో కోట ప్రసాద్, పశువైద్య శాఖ కార్యాలయం అసిస్టెంట్ వెటర్నరీ ఆఫీసర్ గిరీశన్, మండల విద్యాశాఖ కార్యాలయం మండల విద్యాశాఖాధికారి సదాశివుడు, అటవీ శాఖ కార్యాలయం, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస్, పోలీస్ స్టేషన్ స్థానిక సబ్ ఇన్‌స్పెక్టర్ సాగర్ , ఈ పతాకావిష్కరణ కార్యక్రమాల్లో ఆయా ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది, ప్రముఖ నాయకులు, ప్రజాప్రతినిధులు స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## గురుకుల, కస్తూర్బా పాఠశాలలో మెటీరియల్స్ షూస్ బెడ్స్ పంపిణీ



**తాండూర్, ఆగస్టు 15(జనం సాక్షి )** మన రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ ప్రజా పాలనలో బాగంగా కాంగ్రెస్ పార్టీ స్కూల్ పిల్లలకు అందిస్తున్న మెటీరియల్స్ షూస్ మరియు బెడ్స్ తాండూరు మండల గురుకుల మరియు కస్తూర్బా పాఠశాలలో పంపిణీ చేయడం జరిగింది.అదే విధంగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు తాండూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ పెద్దబోయిన శంకర్ ఆధ్వర్యంలో కస్తూర్బా మరియు జ్యోతి బాపులే స్కూల్స్ తనికి చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్కూల్ పిల్లలని భోజనం ఎలా పెడుతున్నారో అని తెలుసుకొని భోజనం విషయం కానీ ఇతర ఏం ఇబ్బందులు ఉన్న మాకు తెలియచేయాలని అధ్యక్షులు తెలుపడం జరిగింది.స్కూల్ పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న బెడ్స్‌నీ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ పెద్దబోయిన శంకర్,కేజీబీవీ ఎస్ ఓ కవిత ,వైస్ ప్రెసిడెంట్ షేక్ మోమిన్ అలీ,ప్రధాన కార్యదర్శిలు నవీన్ పటేల్, కటికల మల్లేష్,మచుకూరి సంతోష్, కార్యదర్శిలు జైన సాంబయ్య, ప్రభాకర్, రాజు,ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గాజుల రమేష్,రవి,సోషల్ మీడియా కో ఆర్డినేటర్ మహేందర్ నాయకులు జావిద్ హుస్సేన్,పప్పీ,శంకర్,ఆసిఫ్,పోషం ,తదితరులు పాల్గొన్నారు.

## పలిమెల కాంగ్రెస్ నూతన అధ్యక్షుడికి ఘన సన్మానం




**పలిమెల:ఆగస్టు 15(జనం సాక్షి )** పలిమెల మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా నియమితులైన దందేర రాజేందర్‌కు కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధుల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సందర్భంగా మహాదేవపూర్ మండల కాంగ్రెస్ నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... దందేర రాజేందర్ నాయకత్వంలో పలిమెల మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలపై పోరాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన క్రియాశీలకంగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు. రాజేందర్ నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ఆయనకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ అధిష్టానానికి, సన్మానించిన నాయకులకు దందేర రాజేందర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో అంబటిపల్లి మాజీ సర్పంచ్ విలాస్ రావు, పెద్దంపేట సర్పంచ్ బీసుల లావణ్య-రాజేష్, పెద్దంపేట ఉప సర్పంచ్ గడ్డం రాజు గౌడ్, అంబటిపల్లి వార్డు మెంబర్ పట్టి రాజబాపు, సీనియర్ నాయకులు అరిగల కృష్ణమూర్తి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**పెద్దవంగర ఆగస్టు 15(జనం సాక్షి )** మండల వ్యాప్తంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు. శనివారం మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వినోద్ కుమార్, ఎంపీడీఓ కార్యాలయంలో, ఎంపీడీఓ సురేష్ బాబు, పోలీస్ స్టేషన్లో ఎస్ ఐ ప్రమోద్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు రంగ మురళి, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు ఈదురు ఐలయ్య,బీజేపీ కార్యాలయంలో అధ్యక్షుడు భాస్కర చారి, ఏపీఎం కార్యాలయంలో అన్ని గ్రామాల్లో పాఠశాలలో గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచులు, ప్రభుత్వ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అధికారులు నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ పురస్కారం అందుకున్న కొయ్యూరు ఎస్ఐ మహేందర్ కుమార్



**మల్హర్,ఆగస్టు 15 (జనంసాక్షి )** జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో శనివారం జరిగిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కొయ్యూరు ఎస్ఐ మహేందర్ కుమార్‌కు రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక "కఠిన సేవా పతకం" లభించింది. విధి నిర్వహణలో అత్యంత క్లిష్టమైన సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని, విశేష ప్రతిభ కనబరిచినందుకు గానూ ఆయనను ఈ అవార్డుకు ఎంపిక చేశారు.వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ గార్ల చేతుల మీదుగా ఎస్ఐ మహేందర్ కుమార్ ఈ పతకాన్ని, ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో మెరుగైన సేవలు అందించిన ఎస్ఐకి పలువురు ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది అభినందనలు తెలిపారు.

## దేశభక్తిని పెంపొందించుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలి

### కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్




**కేసముద్రం,ఆగస్టు 15 (జనం సాక్షి)** విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ అన్నారు.మండల కేంద్రంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించారు.దేశ స్వాతంత్ర్యం కోసం మహనీయులు,జాతీయ నాయకులు చేసిన త్యాగాలు,పోరాటాల గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతాలు, నృత్యాలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్లకు గౌరవ వేతనం ఇప్పించండి

### మంత్రి సురేఖను కోరిన రేషన్ డీలర్ల సంఘం



**వరంగల్ ఈస్ట్, ఆగస్టు 15 (జనం సాక్షి)** వరంగల్ జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు ధారావత్ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో శనివారం రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను కలిశారు. ఈ సందర్భంగా వారు మంత్రికు ఒక వినతి పత్రం అందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ప్రతి రేషన్ డీలర్ కు 5000 రూపాయల గౌరవ వేతనాన్ని ఇచ్చేలా, అదేవిధంగా ప్రతి క్వింటా బియ్యానికి 300 రూపాయల చొప్పున కమిషన్ ఇవ్వాలని కోరుతూ వినతి పత్రంలో పేర్కొన్నారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా 17200 మంది డీలర్స్ కుటుంబాలను ఆదుకునేలా తగిన చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. అంతకుముందు మంత్రి సురేఖను రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వరంగల్ మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు గజ్జ గోవర్ధన్, కుసుమ రాజేందర్, కిలా వరంగల్ మండల ప్రధాన కార్యదర్శి మంద మహేందర్, చందు, కుమార్, పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్క చేతుల మీదుగా రెడ్ క్రాస్ లయన్స్ క్లబ్ ప్రతినిధులకు ప్రశంసా పత్రాలు అందజేత




**ములుగు ప్రతినిధి, ఆగస్టు 15(జనంసాక్షి).** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ ములుగు ఆధ్వర్యంలో సమాజ హితం కోసం పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు గుర్తింపుగా పలువురు ప్రతినిధులకు ప్రశంసా పత్రాలు లభించాయి. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా లయన్ దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, లయన్ చుంచు రమేష్, డాక్టర్ శ్రవణ్ కుమార్ లకు ఈ అవార్డులను అందజేశారు. ములుగు జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క చేతుల మీదుగా వీరు ప్రశంసా పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, జిల్లాలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, లయన్స్ క్లబ్ ఆఫ్ ములుగు సభ్యులు అందిస్తున్న నిస్వార్థ సేవలు ఎంతో అభినందనీయమని కొనియాడారు. రక్తదాన శిబిరాలు, ఉచిత వైద్య శిబిరాలు, ఆకలి నివారణ, విద్యాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ వంటి కార్యక్రమాలతో వీరు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రశంసించారు. ఇదే సేవా స్ఫూర్తిని కొనసాగిస్తూ భవిష్యత్తులో మరిన్ని ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టాలని ఆమె ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవ రావు,అదనపు కలెక్టర్లు, ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్,జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశంసా పత్రం





**పెద్దవంగర ఆగస్టు 15(జనం సాక్షి )** 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మహబూబాబాద్ జిల్లాలోని పెద్దవంగర తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ మహమ్మద్ నజుముద్దీన్‌కు మరియు పోలీస్ స్టేషన్ స్టేషన్ రైటర్ సుంకరి ప్రశాంత్, ఉత్తమ సేవలు అందించినందుకు గాను మహబూబాబాద్ ఎన్టీఆర్ స్టేడియం జిల్లా కలెక్టర్ మరియు ఎస్పి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ ఉత్సవాలలో భాగంగా ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్, చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు.

### జాతీయ జెండాను ఎగురవేసిన అంగన్వాడీ టీచర్ తనుగుల కరుణ



**ఆత్మకూర్, ఆగస్టు 15 (జనం సాక్షి)):** ఆత్మకూరు మండలకేంద్రంలోని అంగన్వాడి మొదటి సెంటర్లో జాతీయ జెండాను ఎగురవేసిన అంగన్వాడి టీచర్ తనుగల కరుణ,వివిధరాజకీయపార్టీలనాయకులు, యువకులుమహిళలుపాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా

### రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



**కమలాపూర్, ఆగస్టు 15 (జనం సాక్షి) :-** కమలాపూర్ మండల వ్యాప్తంగా గ్రామ పంచాయతీ లలో,మండల కార్యాలయాల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు జెండాను ఆవిష్కరించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ చందు నాయక్ జాతీయ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. ఎంతో మంది దేశం ప్రాణాలను తృణప్రాయంగా వదులుకున్నారని గుర్తు చేశారు. వారి త్యాగాలను మదిలో పెట్టుకుని వారి వలె మనం కూడా మనం చేస్తున్న వృత్తి లో నిబద్ధతతో పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సమాజ సేవకులు ఆర్యవైశ్యులు

- రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు నల్మాస్ కాంతయ్య
- మండల ,పట్టణ, కమిటీల ఎన్నిక



**లక్షెట్టిపేట ఆగస్టు 15 జనం సాక్షి** సమాజ సేవలో ఆర్య వైశ్యులు ఎల్లవేళలా ముందు ఉంటారని ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్మాస్ కాంతయ్య పేర్కొన్నారు. శనివారం ఆర్యవైశ్య భవన్ లో వైశ్య సంఘం మండల కమిటీ, ఆర్యవైశ్య మహిళా సంఘం పట్టణ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పంద్రాగస్టు వేడుకల అనంతరం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ సేవ అనగానే ముందుగా గుర్తుకు వచ్చేది ఆర్యవైశ్యులు అని అన్నారు. తమ వ్యాపారాలు చేసుకుంటూనే సంఘ కార్యక్రమాలలో సైతం చురుకుగా పాల్గొంటూ ఉంటారన్నారు. అనంతరం నూతన మండల కమిటీ అధ్యక్షునిగా వెంకట్రావు పేట గ్రామానికి చెందిన గౌరిశెట్టి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కట్కం అశోక్, వర్కింగ్ ప్రెసిడెంట్గా కొంజర్ల ప్రసాద్,లను అలాగే మహిళా సంఘం పట్టణ అధ్యక్షురాలిగా నరేందుల సాహితి, ప్రధాన కార్యదర్శిగా పల్లెర్ల ఆరతి, కోశాధికారిగా కాసం స్వప్న, వర్కింగ్ ప్రెసిడెంట్గా ఎనగందుల శరణ్య, ఉపాధ్యక్షులుగా సామ లావణ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీగా బోనగిరి దీపిక, కల్చరల్ సెక్రటరీగా శిదురాల సోనీ, జాయింట్ సెక్రటరీగా సామ జయ, గౌరవ సలహాదారులుగా కొత్త వజ్రకల, చెట్ల రమ్య, ఉత్తూరి రజిత, కార్యవర్గ సభ్యులుగా రావి కంటి సుమలత, బండారి తేజస్వీ, ఇగం కవిత, గుండ లతా శ్రీ , ఇందిరా జైన స్రవంతి, చిట్టిమల్ల విజయ , వొజ్జల సరిత, సీహెచ్ సౌజన్య, నల్మాస్ మనీషా,దొంతుల భవానీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్త వెంకటేశ్వర్లు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండా బుచ్చన్న, పట్టణ అధ్యక్షులు చెట్ల రమేష్, ఐక్య వ్యాపార సంఘం అధ్యక్షుడు మైలారపు సుధాకర్ ,నాయకులు ఓజ్జల రాజమౌళి, నల్మాస్ శ్రీనివాస్, గడ్డం వికాస్ , కొంజర్ల శ్రీనివాస్, గుండ ప్రభాకర్, వొజ్జల శ్రీనివాస్, చింతల రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రణవ్ బాబు జన్మదిన వేడుకలు

- ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం ఏర్పాటు
- రక్త దానం చేసిన 50 మంది కాంగ్రెస్ కార్యకర్తలు
- రక్తదానం చేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి



**కమలాపూర్, ఆగస్టు 15 (జనం సాక్షి) :-** హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం కమలాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాసాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ప్రణవ్ బాబు హాజరై కేక్ కట్ చేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం ను పరిశీలించారు. రక్త దానం చేసిన కాంగ్రెస్ యువ నాయకులను,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి లను అభినందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వాసాల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రణవ్ బాబు పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ సైనికులం మాటిస్తున్నాం వచ్చే ఎన్నికల్లో హుజురాబాద్ గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసి ప్రణవ్ బాబు ను అసెంబ్లీకి పంపిస్తామన్నారు. మాజీ రాజ్య సభ సభ్యులు ఒడితల రాజేశ్వర్ రావు మనవడిగా ప్రణవ్ బాబు తాత వారసత్వాన్ని పుణికిపుచ్చుకుని హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో తోడుంటూ అవసరమైన సహాయ సహకారాలు అందిస్తున్నారని కొనియాడారు. నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో ప్రజా సేవలో మరింత ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతున్నీ ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి జనరల్ సెక్రెటరీలు మాట్ల రమేష్, విష్ణు దాసు వంశీధర్ రావు, కమలాపూర్ ఉపసర్పంచ్ పుల్ల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలసాని రమేష్, డాక్టర్ కుమార్ స్వామి, పోడేటి బిక్షపతి, వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

# తమ కుటుంబానికి న్యాయం చేయాలని రైతు నిరసన దీక్ష



**చిట్యాల, ఆగస్టు 15( జనం సాక్షి):** తమ కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం చింతకుంట రామయ్యపల్లి గ్రామానికి చెందిన అబ్బెంగుల రాజయ్య కుటుంబం రెండు రోజులుగా నిరసన దీక్ష చేపట్టింది. ఎమ్మెల్యే వచ్చి తమ సమస్యను పరిష్కరించాలని కోరుతూ దీక్షకు దిగారు. బాధిత రైతు రాజయ్య తెలిపిన వివరాల ప్రకారం.. సుమారు 14 ఏళ్ల క్రితం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి వద్ద భూమిని కొనుగోలు చేసి తన పేరుపై పట్టా చేసుకున్నానని తెలిపారు. అయితే భూమిని విక్రయించిన వ్యక్తి బంధువులు ఆ భూమి తమదేనంటూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు.తన పొలంలో సాగు చేసిన పత్తి మొక్కలను పీకివేశారని, తనను చంపుతామని బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే పేరు చెప్పుకుంటూ కొందరు తనను వేధిస్తున్నారని రాజయ్య ఆరోపించారు. బెదిరింపులకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. తమ కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ ఎమ్మెల్యే రావాలంటూ ఫ్లెక్సీ ఏర్పాటు చేసి దీక్ష చేపట్టినట్లు తెలిపారు. ఈ దీక్షలో బాధిత రైతు భార్య రాజేశ్వరి, పలువురు రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**బోథ్, ఆగస్టు 15(జనంసాక్షి)** మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంతో పాటు తహసిల్దార్, ఎంపీడీవో,పోలీస్ స్టేషన్,మరియు ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అందరి ఆకట్టుకున్నాయి..ముందుగా జాతీయ జెండా ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు.. అనంతరం మన స్వేచ్ఛ కోసం ఎంతోమంది మహనీయుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో అధికారులు నాయకులు ప్రధానోపాధ్యాయులు యులు ఉపాధ్యా యులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే లైసెన్సులు రద్దు చేస్తాం

## మండల వ్యవసాయ అధికారి సుస్మా




**తాండూర్, ఆగస్ట్ 15(జనం సాక్షి)** మంచిర్యాల జిల్లా : తాండూర్ మండలంలో ఫర్టిలైజర్ దుకాణాల డీలర్లు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులను విక్రయించాలని అధిక ధరలకు అమ్మితే డీలర్ లైసెన్స్ రద్దు చేస్తామని తాండూరు మండల వ్యవసాయ అధికారిణి సుస్మా హెచ్చరించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి సుస్మా శనివారం మీడియాతో మాట్లాడుతూ ఫర్టిలైజర్ షాపుల వద్ద ధరల పట్టిక పెట్టాలని, లింక్ లేకుండా రైతులు అడిగిన ఎరువులు మాత్రమే ఇవ్వాలని, ఎరువులు కొన్న వెంటనే రసీదు ఇవ్వాలని సూచించారు. అధిక ధరలకు యూరియా, 20, 20, డిఏపీలను అధిక ధరలకు విక్రయిస్తే తమ దృష్టికి తీసుకురావాలని రైతులకు సూచించారు.

# చిన్నమడూర్‌లో స్వచ్ఛతా స్ఫూర్తి



**దేవరుప్పుల, ఆగస్టు 15 (జనం సాక్షి):** స్వచ్ఛతా పక్షోత్సవాల్లో భాగంగా దేవరుప్పుల మండలం చిన్నమడూర్ గ్రామంలో వేణుగోపాల స్వామి ఆలయంలో శ్రమదానం కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు.గ్రామ సర్పంచ్ మైదం జోగేశ్వర్ ఆధ్వర్యంలో ఆలయ పరిసరాలను శుభ్రం చేస్తూ స్వచ్ఛతకు ప్రాధాన్యత చాటారు. ప్రజల భాగస్వామ్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమం ఆదర్శంగా నిలిచింది. సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఆలయంతో పాటు గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అని అన్నారుఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు, మహిళలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి పరామర్శ

## నివాళులర్పించిన బిఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అమ్మ రాజేష్



చెన్నారావుపేట, ఆగస్టు 15 ( జనం సాక్షి): మృతుడి కుటుంబాన్ని బిఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అమ్మ రాజేష్ పరామర్శించారు. మండలంలోని అమీనాబాద్ గ్రామానికి చెందిన సప్పట్ల కుమారస్వామి అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అమ్మ రాజేష్, అమీనాబాద్ సొసైటీ మాజీ చైర్మన్ మురహరి రవి, మాజీ ఎంపీటీసీ కడారి సునీత సాయిలు మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారి వెంట గ్రామ వార్డు సభ్యులు అమ్మ రాశి మహేందర్, సీనియర్ నాయకులు బండి రాజేందర్, మేడి రాజకుమార్, మరాఠి రవి, గోవింద్ సంపత్, నలమాస శ్రీను, సౌరపు రమేష్, నాంపెల్లి రాజు, సప్పట్ల అశోక్, సౌరపు సూరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# విద్యనే జీవిత మార్గాన్ని చూపిస్తుంది



**బచ్చన్నపేట ఆగస్టు 15 ( జనం సాక్షి):** నేటి యువతకు చదివే మార్గం చూపిస్తుందని బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామ సర్పంచ్ కోడూరు స్వర్ణలత శివకుమార్ గౌడ్ అన్నారు. శనివారం గ్రామంలో 80వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొనీ గ్రామపంచాయతీ ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం కొన్నే జిల్లా పరిషత్ హై స్కూల్ లో పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన యాట అక్షర. కొంక అఖిల. దొమ్మాట నితీష్ విద్యార్థులకు ఫస్ట్ సెకండ్ థర్డ్ ప్రోత్సాహకాలుగా నగదు బహుమతిని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు మంచి క్రమశిక్షణతో మెదులుతూ చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని చదువుకుని గ్రామానికి గురువులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కొన్నే గ్రామ వాస్తవ్యులైన కొప్పరపు ఉప్పుల్ రెడ్డి టీచర్ విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు పంపించారు. సర్పంచ్ విద్యార్థులకు అందించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వార్డు సభ్యులు సెక్రటరీ అంగన్వాడీ టీచర్లు ఏఎన్ఎంలు పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా బూరు వెంకటేశ్వర్లు గౌడ్



**స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 15 ( జనం సాక్షి )** :మండలంలోని కొత్త పెల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, సర్పంచ్ ముక్కెర స్వరూప రవి యాదవ్, మండల నాయకులు నాగరబోయిన శ్రీరాములు, పురమాని రజాక్ యాదవ్ తదితర నాయకుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా బూరు వెంకటేశ్వర్లు గౌడ్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు బూరు వెంకటేశ్వర్లు గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రజలందరికీ అందేలా కృషి చేస్తూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా పని చేస్తానని అన్నారు. తనకి అవకాశం కల్పించిన జిల్లా మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బూరు నరేందర్, మాజీ ఎంపీటీసీ వెంకటస్వామి,వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంగారంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



గంగారం మండల కేంద్రంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గంగారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షురాలు శ్రీమతి ముడిగ వీరభద్ర పోతయ్య జాతీయ జెండా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులకు 2 నిమిషాలు మౌనం పాటించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ గీతాలాపనతో కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా ముడిగ వీరభద్ర పోతయ్య మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ, రాజ్యాంగ విలువలను కాపాడుకుంటూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజాస్వామ్యం, సమానత్వం కోసం పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ కమిటీ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు సర్పంచులు, ఉపసర్పంచ్ కళాశాల, పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పార్టీ కార్యకర్తలు, సీతక్క అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- ఇక నుండి లబ్దిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ..
- ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస రెడ్డి, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ..

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ప్రజా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస రెడ్డి అన్నారు. ఐడిఓసి కార్యాలయంలో నూతన డిజిటలైజ్డ్ ప్లాస్టిక్ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి కార్డుల పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ రాష్ట్రంలో కోటికి పైగా స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను పారదర్శకంగా అందించడమే ప్రజాప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. స్మార్ట్ కార్డుల రూపకల్పనకు చర్యలు తీసుకున్న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పించామని, దీంతో మహిళలు, విద్యార్థినులు విద్య, ఉద్యోగాల కోసం స్వేచ్ఛగా ప్రయాణిస్తున్నారని చెప్పారు. పేదలకు సన్న బియ్యం, పాఠశాలలు, హాస్టళ్లలో నాణ్యమైన ఆహారం అందిస్తున్నామని, 11 వేల మంది ఉపాధ్యాయుల నియామకం చేపట్టామని తెలిపారు. నవంబర్ నుంచి రేషన్ కార్డు ఉన్న కుటుంబాలకు 5 లక్షల ప్రమాద బీమా అమలు చేస్తామని వివరించారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ డూప్లికేట్ చేయలేని 9 రకాల భద్రతా ఫీచర్లతో స్మార్ట్ రేషన్ కార్డులు ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్డు ద్వారా ఎక్కడైనా రేషన్ పొందే పోర్టబిలిటీతో పాటు కళ్యాణలక్ష్మి, ఆరోగ్యశ్రీ, స్కాలర్‌షిప్ వంటి పథకాలకు గుర్తింపు కార్డుగా ఉపయోగపడుతుందని చెప్పారు.



గత పదేళ్లుగా పాత కార్డుల్లో పేర్లు చేరక ఇబ్బంది పడిన వారి సమస్యను పరిష్కరించామని, భూపాలపల్లి, మంథని నియోజకవర్గాల్లో 22,152 మంది పేర్లు కొత్తగా చేర్చామని తెలిపారు. 49,874 మంది లబ్ధిదారులకు కొత్త స్మార్ట్ కార్డులు ఇస్తున్నామని, ప్రతి వ్యక్తికి నెలకు 6 కిలోల సన్న బియ్యం ఇస్తున్నామని చెప్పారు. కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డులతో పంపిణీ వ్యవస్థలో పారదర్శకత పెరుగుతుందని అన్నారు. హోలోగ్రామ్, క్యూఆర్ కోడ్ వంటి భద్రతా లక్షణాలు ఉన్నాయని, టి రేషన్ యాప్ తో అనుసంధానం చేసినట్లు తెలిపారు. లబ్ధిదారులు కార్డు లేదా యాప్ లోని డిజిటల్ ప్రతిని చూపి రేషన్ తీసుకోవచ్చని వివరించారు. అనంతరం లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డీఓ హరికృష్ణ, పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, గ్రంధాలయ చైర్మన్ కోట రాజబాబు, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, కౌన్సిలర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

### తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వరంగల్ జిల్లా కమిటీ డిమాండ్

**నర్సంపేట ఆగస్టు 15 (జనం సాక్షి)** నాగారం గ్రామంలో సుమారు 15 సంవత్సరాల క్రితం ఇల్లు నిర్మించుకొని నివాసం ఉంటున్న దళిత కులానికి చెందిన పటేల్ లక్ష్మి పై కులం పేరుతో దూషించి తన ఇంటి స్థలాన్ని సామాగ్రిని నష్టపరిచి లక్ష్మి పురుగుల మందు తాగి నర్సంపేటలోని మెడికల్ కాలేజీలో చికిత్స పొందుతూ ప్రాణాపాయ స్థితిలో ఉండడానికి కారకులైన వీరిద్దరిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి ఆ కుటుంబానికి న్యాయం చేయాలని లేనట్లయితే జిల్లాలో ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు భూక్య సమ్మయ్య. నమింగ్లా స్వామి. ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు శనివారం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పటేల్ లక్ష్మిని పరామర్శించి అనంతరం వారు మాట్లాడుతూ దళిత కులానికి చెందిన లక్ష్మీ తనకు ఎవరూ లేరని ఒంటరి మహిళగా జీవిస్తూ అనేక సంవత్సరాలుగా ఆ గ్రామంలో నివాసి అదే గ్రామంలో చాలా సంవత్సరాలుగా గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేసింది పనిచేస్తున్న క్రమంలో ఆమె తలకు గాయమై అనేక ఇబ్బందులకు గురి అయినవి ఆనాటి పాలకవర్గం పట్టించుకోకపోగా నేటి పాలకవర్గం ఆమె చేస్తున్న పని నుండి తొలగించారు అయినా కూలి నాలి చేసుకొని తన పొట్ట పోసుకుంటూ జీవిస్తున్న అమాయకురాలైన మహిళపై ఆ గ్రామ సర్పంచి పంచాయతీ కార్యదర్శి కులం పేరుతో దూషించి ఆమెకు ఉన్నటువంటి ఇంటి స్థలాన్ని డోజర్‌తో నెట్టించి నానా ఇబ్బందులకు గురి చేస్తున్న ఆ ఇబ్బందులను భరించలేక పురుగుల మందు



తాగిందని రెవెన్యూ అధికారులు చూసి వెళ్లారని ఎలాంటి ఆదేశాలు ఇవ్వకుండా గ్రామపంచాయతీ సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి పూల కొట్టడం వల్ల అర్థము ఏమిటని వారు ప్రశ్నించారు మూడు రోజుల క్రితం నెక్కొండ పోలీస్ స్టేషన్లో కులం పేరుతో దూషించి నన్ను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఫిర్యాదు చేసిన నేటి వరకు వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని ఒక దళిత మహిళ పట్ల పలుచితంగా ప్రవర్తించడమే కాకుండా కులం పేరుతో దూషించి తనకున్నటువంటి ఆస్తిని ఎలాంటి అధికారాలు లేకుండా దోషం చేసిన వీరిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి ఇలాంటి చర్యలు ఇంకెక్కడా జరగకుండా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు పరామర్శించిన వారిలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు మోగులోజు శారద .ఉండ్రాతి వెంకన్న .రాజు కుమార్. తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు!

**మరిపెడ, ఆగస్టు 15 (జనం సాక్షి)** 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను మున్సిపాలిటీ కేంద్రంతో పాటు, మండలంలోని 48 గ్రామాలలో ప్రభుత్వ కార్యాలయాలతో పాటు, ప్రైవేటు కార్యాలయాలలో శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో మున్సిపాలిటీ చైర్ పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో బి. వేణుగోపాల్ రెడ్డి, వ్యవసాయ అధికారి కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారి బోడ. వీరా సింగ్, తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ కొండపల్లి. కృష్ణవేణి, ఐసిడిఎస్ కార్యాలయంలో ఐసిడిఎస్ సిడిపి ఓ ఎం.



ఎల్లమ్మ, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ గండ్రాతి. సతీష్, సహకార వ్యవసాయ పరపతి సంఘంకార్యాలయంలో సొసైటీ చైర్మన్ చాపల. యాదగిరి రెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ గుగులోతు. రవి, ముమ్మన్నెల జెండాను ఎగరవేశారు. ఈ వేడుకల్లో చిన్నారులు వివిధ స్వతంత్ర పోరాట యోధుల, భారత జాతి పితా మహుల వేషధారణ లో స్థానిక జీ ఎన్ రెడ్డి పాఠశాల చిన్నారులు పాల్గొన్నారు ఈ వేడుకలను తిలకించేందుకు ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు. రామచందర్ నాయక్, మున్సిపాలిటీ కమిషనర్ కంచర్ల. నరేష్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, హాజరయ్యారు.

# కాళేశ్వరంలో ఘనంగా 8వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**కాళేశ్వరం , ఆగస్టు 15 , ( జనం సాక్షి )** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం గ్రామంలో 8వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. అలాగే గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల లలో ప్రధాన ఉపాధ్యాయులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద డాక్టర్ సుస్మిత , కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయ కార్య నిర్వహణ అధికారి కార్యాలయం వద్ద ఆలయ ఈవో మహేష్ , స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై తమాషా రెడ్డిలు కూడా జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. ఒక వైపు వర్షం కురుస్తున్న లెక్కచేయకుండా గ్రామస్తులు, యువత ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో ఉప సర్పంచ్ సుధీర్ కుమార్ మరియు వార్డు సభ్యులు , ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, పోలీసు సిబ్బంది మరియు మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, పంచాయతీ సిబ్బంది, యువత, మహిళలు మరియు గ్రామ ప్రజలు పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహాదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ ఎల్పుల సరిత అధ్యక్షతన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రాథమిక పాఠశాలలో సర్పంచ్ సరిత విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లచ్చిరెడ్డి, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఏటూరునాగారం మేజర్ గ్రామ పంచాయతీలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సర్పంచ్ కాకులమర్రి శ్రీలత



**ఏటూరునాగారం, ఆగష్టు 15(జనంసాక్షి).** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏటూరునాగారం మేజర్ గ్రామ పంచాయతీ ఆవరణలో జాతీయ జెండా పండుగ వేడుకలు అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి సర్పంచ్ కాకులమర్రి శ్రీలత ముఖ్యఅతిథిగా హాజరై, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం సమర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కాకులమర్రి శ్రీలత మాట్లాడుతూ, ఎందరో మహనీయుల అపార త్యాగాలు, పోరాటాలు, ప్రాణబలిదానాల ఫలితంగానే మనకు స్వాతంత్ర్యం సిద్ధించిందని స్మరించుకున్నారు. అమరవీరుల త్యాగ నిరతిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. మన గ్రామాభివృద్ధే ధ్యేయంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని, ఏటూరునాగారం గ్రామ పంచాయతీని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. దేశ ప్రజలందరికీ, ముఖ్యంగా ఏటూరునాగారం గ్రామ ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, యువతకు 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, ఉపసర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, గ్రామ పెద్దలు, సిబ్బంది, స్థానిక నాయకులు, గ్రామ పంచాయతీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

# ధర్మసాగర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుడు గంగారపు ఆదాం ప్రథమ వర్ధంతి




**ధర్మసాగర్ ఆగష్టు 15 (జనం సాక్షి)** గంగారపు ఆదామ్ గారి ప్రథమ వర్ధంతి సందర్భంగా రోమన్ క్యాథలిక్ ఆంతోని దేవాలయంలో పూజా కార్యక్రమం గంగారపు ఆదాం కుటుంబం సభ్యులు ఏర్పాటు చేయడమైనది ఈ ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి ఏలూరు పీఠాధిపతి తండ్రిగారు బిషప్ పొలుమారి జయరావు ముఖ్య అతిథులుగా విచ్చేసినారు. ఈ కార్యక్రమంలో ఏలూరు పీఠాధిపతి తండ్రి పోలుమారి జయరావు దేవాలయ పూజలో పాల్గొని మాట్లాడుతూ గంగారపు ఆదాం వారి అమ్మ కనుకమ్మ మా మేనత్త ఆమె భర్త గంగారపు మెట్టయ్య ధర్మసాగర్ గ్రామంలో నివసిస్తున్న వాళ్లు అప్పటి కరువు కాలంలో ఉన్నప్పుడు ఫాదర్ వాళ్లు వచ్చి వారికి రవ్వ నూనె తిండి ఇచ్చి దేవుని యందు ప్రార్థించుచుండని చెప్పుతూ వారికి ఆనాడు రోజులలో వీరి ఇంటి వద్దనే ఒక క్రైస్తవ మందిరాన్ని ఏర్పాటు చేసి ప్రతి ఆదివారము దైవ భక్తిలో ఉండేటట్లు చేసిన విధానం ఆదం వారి కుమారుడైన గంగారపు ఆదాము గంగారపు శాంతమ్మ తూచా తప్పకుండా పూజా కార్యక్రమంలో పాల్గొనేటువంటి వారి కుటుంబాలలో ఇతర కుటుంబాలలో శాంతి ప్రేమ సహనం కరుణ దయ అనే గుణాలతో జీవిస్తూ కుటుంబంలోని వారి పిల్లల్ని అదేవిధంగా పెంచారు అటువంటి గంగారపు ఆదాము కుటుంబంను ఆదర్శంగా తీసుకొని మన కుటుంబాలలో మనం అలా మెదలాలి ఈ కాలంలో ప్రతి తల్లిదండ్రులు పిల్లలు దైవభక్తితో ఉండాలి ఆనాటి కాలంలో జరిగిన అంశాలను ముగింపు పలికే విధంగా ఉండాలి మంచి మార్గమైన కథలు తల్లిదండ్రులు పిల్లలకు నేర్పిస్తే ఇప్పటి జనరేషన్ పిల్లలు పక్కదారి పోకుండా మంచి మార్గమున నడుస్తారు ఇట్టి తల్లిదండ్రులు గుర్తుంచుకోవాలి గంగారపు ఆదాం కుటుంబంలోని సభ్యులు ముగ్గురు ఆడపిల్లలు ముగ్గురు మగ పిల్లలు వారి కుటుంబాలలో కూడా దేవుని యందు భక్తితో ఉన్నారు కాబట్టి ఈ కాలంలో కూడా వారికి ఎటువంటి కష్టం వచ్చిన వారు తట్టుకొని ముందుకు సజావుగా సాగుతున్నారు ఆదాం కూతుర్లు అల్లుండ్లు వారి సంతానం కొడుకులు కోడండ్లు సంతానం ఎల్లకాలం కొనసాగుతుంది అంటే అది దేవుని యందు భయభక్తులుగా ఉండడం ఈ కార్యక్రమంలో ఏలూరు పీఠాధిపతి తండ్రి పొలిమారి జయరావు ధర్మసాగర్ పునీత అంతోని వారి దేవాలయం విచారణ గురువు వివిధ గ్రామాల్లో ఉన్న విచారణ గురువులు బంధువులు ధర్మసాగర్ గ్రామ ప్రజలు యువతీ యువకులు పాస్టర్ గంగారం కమలాకర్ పునీత అంతోని వారి దేవాలయం మాచర్ల ఏలియా గాయక బృందం పాటలు పాడి ప్రజల హృదయాలను దేవుని యందు మలచినారు.

# నల్లగుంటకు మీ సేవ కేంద్రాన్ని మంజూరు చేయాలి

## జిల్లా కలెక్టర్‌ను కోరుతున్న గ్రామస్తులు

**వెంకటాపూర్(రామప్ప),ఆగస్టు15(జనం సాక్షి):-** వెంకటాపూర్ మండలం నల్ల గుంట గ్రామానికి మీ సేవ కేంద్రాన్ని మంజూరు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న వివిధ పథకాల నిమిత్తం దరఖాస్తులు చేసుకునేందుకు తాము సుమారు 6 కిలో మీటర్ల దూరంలో ఉన్న మండల కేంద్రానికి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందనివారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా నిత్యం ఉపయోగపడే కులం,ఆదాయం,నివాసం తో పాటు డెత్ సర్టిఫికెట్, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్, రేషన్ కార్డులు,ఆధార్ కార్డులు, తదితర సర్టిఫికెట్ నిమిత్తం దూర ప్రాంతానికి వెళ్లడం ఇబ్బందిగా మారిందని వారు పేర్కొన్నారు. నల్లగుంట గ్రామానికి మీసేవ మంజూరు చేస్తే ఇక్కడి ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. మీసేవ మంజూరి కోసం ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం గానే నల్లగుంట గ్రామంలో సరిపడ జనాభా ఉన్నారని, ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ నల్లగుంట గ్రామానికి మీసేవ కేంద్రాన్ని మంజూరు చేయాలని వారు కోరుతున్నారు.

# ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**గోవిందరావుపేట ఆగస్ట్15( జనం సాక్షి )** మండల వ్యాప్తంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని ఊరు వాడ వాడ తిరంగా జండా రెపరెపలాడింది. తహసిల్దార్ కార్యాలయంలో మెజిస్ట్రేట్ సృజన కుమార్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వరుణ్ కుమార్, పిఎసిఎస్‌లో చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలలో ప్రోటోకాల్ అధికారులు వ్యక్తులు ప్రతినిధులు జండా కార్యక్రమాలను ఆవిష్కరించి పతాక వందనాన్ని స్వీకరించారు. ప్రధానంగా మండలంలోని పసర గ్రామంలో 163వ జాతీయ రహదారిపై సెయింట్ మేరీ విద్యార్థుల ప్రదర్శన ఈసారి స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో హైలెట్గా నిలిచింది. విద్యార్థినీ విద్యార్థులు చేసిన నృత్య కళారూపాలు ప్రజానీకాన్ని ఎంతగానో ఆకట్టుకున్నాయి. 500 ఫీట్ల జాతీయ పతాకంతో విద్యార్థులు రహదారి పొడవున భారత్ మాతాకీ జై అంటూ కదలడం ఒక స్ఫూర్తినిచ్చింది.

# టేకుమట్ల మండల వ్యాప్తంగా 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు




**టేకుమట్ల ఆగస్టు 15 జనంసాక్షి** జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని టేకుమట్ల పోలీస్ స్టేషన్లో ఎస్సై అమూల్య జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాలాపన చేసి గౌరవ వందనం స్వీకరించారు తాసిల్దార్ ఆఫీస్‌లో తాసిల్దార్ స్వరూప రాణి జాతీయ జెండాను ఎగరవేశారు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వసంత రామ్ జాతీయ జెండాల ఆవిష్కరించారు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సట్ల రవి గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు గుర్రపు నాగరాజ్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు మండలంలోని వివిధ గ్రామాలలో ఆయా గ్రామాల సర్పంచులు జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేశారు అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు ప్రజా ప్రతినిధులు అధికారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**చిట్యాల, ఆగస్టు 15( జనం సాక్షి):** మండలంలో 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు, శనివారం జాతీయ జెండాలు ఎగురవేసే ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు గ్రామపంచాయతీలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలో, జాతీయ జెండాలు ఎగురవేసి వేడుకలను నిర్వహించారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీలో సర్పంచ్ తౌటం లక్ష్మి, తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ వసంతరావు, ఎంపీడీవో కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ వాల్య నాయక్, పోలీస్ స్టేషన్లో సిఐ దగ్గు మల్లేష్ ,పిఎసిఎస్ లో చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీల కార్యాలయాల్లో అధ్యక్షులు దబ్బేట అనిల్, బుర్ర వెంకటేష్ గౌడ్ , అల్లం రవీందర్,ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, వివిధ పార్టీలు, యువజన సంఘాలు, మండలంలోని అన్ని గ్రామపంచాయతీలో సర్పంచులు, జాతీయ జెండాలు ఎగరవేసి స్వీట్లు పంచిపెట్టారు.

## ఎంపీడీవో కార్యాలయంలో 'ప్రజావాణి' వేదిక

### ఎంపిడిఓ క్రాంతి కుమార్



మల్హర్, ఆగస్టు 15 (జనంసాక్షి) మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 17 సోమవారం నుండి ప్రతి సోమవారం మండల స్థాయి 'ప్రజావాణి' కార్యక్రమం నిరంతరాయంగా నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి క్రాంతి కుమార్ ఒక అధికారిక ప్రకటనలో తెలిపారు.ప్రభుత్వ నూతన ఉత్తర్వుల ప్రకారం.. ప్రజల విజ్ఞప్తులను సత్వరమే పరిష్కరించేందుకు మండల పరిషత్ ఆఫీసులో ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. మండల పరిధిలోని సమస్త మండల స్థాయి అధికారులు అందరూ తమ శాఖల అర్జీల పరిష్కారం కోసం ఈ ప్రజావాణి కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరుకావాలని ఎంపీడీవో క్రాంతి కుమార్ ఆదేశించారు. ప్రజలు తమ సమస్యలపై అర్జీలను సమర్పించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## 80 స్వతంత్ర దినోత్సవ సందర్భంగా దుప్పట్ల పంపిణీ



టేకుమట్ల ఆగస్టు 15 జనంసాక్షి టేకుమట్ల మండలంలోని పెద్దంపల్లి ఆరో వార్డు సభ్యురాలు బొంగోని వైష్ణవి జన్మదిన సందర్భంగా ఆరో వార్డులోని వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసి తన మానవత దృఢత్వాన్ని చాటుకున్నారు అనంతరం వారు మాట్లాడుతూ ఆరో వార్డులో ఎలాంటి సమస్యలు ఉన్న పరిష్కరిస్తానని రాబోవు రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తానని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వ్యాసనావేణి శ్రీలేఖ సతీష్ రావు ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్‌లో స్వతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు



నర్సంపేట ఆగస్టు 15 ( జనం సాక్షి) నర్సంపేట పట్టణంలోని మాజీ క్యాంప్ ఆఫీస్ పక్కన ప్రెస్ క్లబ్‌లో 80 సంవత్సరం స్వతంత్ర వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. నర్సంపేట ఏసిపి రవీందర్ రెడ్డి పాల్గొని జెండావిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. ప్రజలకు అధికారులు వారధిగా పనిచేయాలని అన్నారు. పోలీసు వారికి ఎప్పటికప్పుడు సహకరించాలని అన్నారు . సీనియర్ జర్నలిస్టులు మాట్లాడుతూ అందరు జర్నలిస్టులు కలిసికట్టుగా పనిచేయాలని వృత్తిలో అనుభవం ఉన్నవారు నీ కమిటీలో ప్రాధాన్య ఇవ్వాలని అన్నారు. మన సమస్యలను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి దృష్టికి తీసుకెళ్లవలసిన బాధ్యత మనదని అన్నారు .ఈ కార్యక్రమం సీనియర్ జర్నలిస్టులు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

మంగపేట, ఆగస్టు15 (జనంసాక్షి)



80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, వివిధ రాజకీయ పార్టీల కార్యాలయాలలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. రెవెన్యూ కార్యాలయం వద్ద ఎమ్మార్వో తోట రవీందర్, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై టీవీఆర్.సూరి, మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీఓ బానోత్ భద్రు నాయక్, అటవీ శాఖ కార్యాలయం వద్ద ఇంచార్జ్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ లాయక్ హుస్సేన్, ది రైతు సేవా సహకార సంఘం వద్ద సొసైటీ చైర్మన్ తోట రమేష్, మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఎంఈఓ పొదెం మేనక, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద వైద్యుడు డా. తరుణ్, వైయస్సార్. పాల్గొన్నారు.

# పేద ఆర్యవైశ్యునికి రూపాయలు 10 వేల ఆర్థిక సాయం

వరంగల్ మండలం, ఆగస్టు 15 (జనం సాక్షి) శ్రీ ఆర్యవైశ్య వాసవి మాత పరపతి సంఘం ఎంజీ రోడ్డు, వరంగల్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా పేద ఆర్యవైశ్య వ్యక్తి వెలగందుల సతీష్ కుమార్ కుటుంబానికి సంఘం ఆధ్వర్యంలో 10,000 రూపాయల నగదు మరియు 25 కేజీల బియ్యం ఇవ్వడం జరిగింది సంఘ అధ్యక్షులు ఇరుకుల్ల రమేష్ పతాకావిష్కరణ చేసి మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో భారతదేశం అగ్ర దేశంగా ఉందని దేశ విదేశాల్లో మన యొక్క జాతీయ గీతాన్ని అందరూ పటిస్తున్నారని దేశ ఐక్యతకు దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడుతూ ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అకినపల్లి సత్యనారాయణ, బెజుగం రజనీకాంత్,ఎలగందుల రమేష్, కుంచం వీరభద్రరావు,మాజీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ తోట నవీన్ కుమార్, వరంగల్ జిల్లా రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి బూరెల సత్యనారాయణ, నీల



రాజన్న, తాటికొండ భరత్ మరియు సంఘ , కార్యవర్గ సభ్యులు అనేకమంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## దేవాదుల రిజర్వాయర్ ద్వారా సాగునీరు అందించడమే అందించడమే లక్ష్యం

- స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- సాగునీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,
- రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన కడియం శ్రీహరి,యశస్విని రెడ్డి

స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 15 ( జనం సాక్షి ) : దేవాదుల రిజర్వాయర్ కాల్వల ద్వారా సాగు నీరు అందించడమే అందించడమే లక్ష్యమని ఇంతటి కరువు పరిస్థితులలో కూడా దేవాదుల ద్వారా ఉమ్మడి వరంగల్ జిల్లా రైతులకు సాగు నీరు అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రం లోని స్టేషన్ ఘనపూర్ రిజర్వాయర్ మెయిన్ కెనాల్ ద్వారా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పంట కాలువలకు సాగు నీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా రిజర్వాయర్ వద్ద గోదావరి జలాలకు ప్రత్యేకపూజలు నిర్వహిం చి పసుపు, కుంకుమ, పూలు సమర్పించారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడు తూ ఎల్ నీనో ప్రభావంతో దేశ వ్యాప్తంగా తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా వర్షాలు లేక రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని అన్నారు. కురిసిన కొద్దిపాటి వర్షాలకు వేసిన ఆరుతడి పంటలు, నారు మల్లు ఎండిపోతున్నాయని చెప్పారు. ఈ నేపథ్యంలో దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టును పూర్తి స్థాయిలో వాడుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లామని తెలిపారు. అందులో భాగంగానే నెల రోజుల నుండి ప్రతీ రోజు అధికారులతో మాట్లాడుతూ, పంపింగ్ ను పర్యవేక్షిస్తూ దేవాదుల పరిధిలోని అన్ని రిజర్వా యర్లను నింపే ప్రయత్నం చేశామని అన్నారు. అలా చేయడం వల్లనే ఈ రోజులు రిజర్వాయర్ల ద్వారా సాగు నీరు విడుదల సాధ్యం అయిందని పేర్కొన్నారు. రిజర్వాయర్ల నుండి ఆన్ అండ్ ఆఫ్ పద్దతిలో సాగు నీటి విడుదల జరుగుతుందని అన్నారు. రైతులు కాలువల ద్వారా వచ్చే నీటిని సద్వినియోగం చేసుకొని పొదుపుగా వాడుకుం టూ పంటలను కాపాడుకోవాలని సూచించారు. ఇప్పటికే ధర్మసాగర్, అశ్వరావుపల్లి, గండి రామా రం రిజర్వాయర్ల ద్వారా




సాగు నీరు విడుదల చేసినట్లు తెలిపారు. ఘనపూర్ మెయిన్ కెనాల్ ద్వారా పాలకుర్తి, వర్ధన్నపేట, జనగామ నియో జకవర్గాలకు సాగునీరు అందుతుందని పేర్కొన్నా రు. ప్రతిపక్షాలు కావాలనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నాయని అన్నారు. ప్రతిపక్షాలు చేసే అసత్యపు ప్రచారాలను ప్రజలు పట్టించుకో వద్దని కోరారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లా డుతూ రైతుల పంటలను కాపాడటమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ఇంతటి కరువు పరిస్థితులు ఉన్నప్పటికీ దేవాదుల ద్వారా సాగు నీరు విడుదల చేయడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిద ర్శనమని పేర్కొన్నారు. దేవాదుల ప్రాజెక్ట్ ఉమ్మడి వరంగల్ జిల్లాకు పెద్ద దిక్కుగా మారిందని అన్నా రు. దేవాదుల ద్వారా పాలకుర్తి నియోజకవర్గంలో 58వేల ఎకరాలకు సాగు నీరు అందుతుందని తెలిపారు. చివరి ఆయకట్టు వరకు సాగు నీరు చేరే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కాలువల ద్వారా వచ్చే నీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని,పంటలను కాపాడు కోవాలని సూచించారు.ప్రతిపక్షాలు చిల్లరవేషాలు పక్కన పెట్టి గౌరవప్రదంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, మున్సిప ల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్, చిల్పూర్ గుట్ట దేవస్థానం చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, దేవాదుల అధికారులు, స్టేషన్ ఘనపూర్, పాలకుర్తి నియోజకవర్గాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ మార్కెటింగ్ అధికారిణి సురేఖ దుర్మరణం



వరంగల్ (ప్రతినిధి, ఆగస్టు 15 (జనం సాక్షి): వరంగల్ జిల్లా మార్కెటింగ్ అధికారిణి (డిఎంఓ) కె. సురేఖ శనివారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలోదుర్మరణం చెందారు. ములుగు జిల్లా తాడ్వాయి--పస్రా మధ్య ఆమె ప్రయాణిస్తున్న కారును లారీ బలంగా ఢీకొట్టింది. కారులో ప్రయాణిస్తున్న సురేఖ అక్కడికక్కడే మృతి చెందారు.సురేఖ కుటుంబంలో వరుస విషాదాలు చోటుచేసుకున్నాయి. వరంగల్ నగరంలోని పెద్దమ్మ గడ్డ ప్రాంతానికి చెందిన సురేఖ గతంలో, కుమారుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. కుటుంబ సభ్యులు మృతి చెంది కొద్ది కాలంలోనే కోలుకోకముందే ఆమె కూడా రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో బంధువులు, స్థానికులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. సురేఖ గతంలో మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ మార్కెట్ అధికారిణిగా కూడా సేవలందించారు. ఆమె ఆకస్మిక మృతితో వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల్లో విషాదఛాయలు అలుముకున్నాయి.



అధికారులు, సిబ్బంది ఆమె మృతికి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.